నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

ఆదివారం అనుబంధం

27 ఏప్రియల్ 2025



పంజా విసిరిన ఉగ్రవాదం

# విలపించిన కాశ్మీరం

సూర్య
www.suryaa.com
27.4.2025
ఆదివారం అనుబంధం

# చైర్మన్‌తో ముఖాముఖి



**నూకారపు సూర్య ప్రకాశరావు**
**చైర్మన్, సూర్య తెలుగుదినపత్రిక**

**ఇప్పటికే దేశ వ్యాప్తంగా వందే భారత్ ఎక్స్ప్రెస్ రైళ్లు పట్టాలపై విజయవంతంగా, వేగంగా పరుగులు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆధునీకరించబడిన వందే భారత్ స్లీపర్ ట్రైన్స్ కూడా సిద్ధమవుతున్నాయి. త్వరలో అనేక స్లీపర్ ట్రైన్స్ ఒకేసారి పట్టాలపై పరుగులు పెట్టనున్నాయని తెలుస్తోంది. ఈ విషయంపై మీకు తెలిసిన విషయాలను మాతో పంచుకోండి.**

**పండూరు రాజేశ్వరరావు, విశాఖపట్నం**

అవును రాజేశ్వర్ గారూ... మీరు విన్నది వాస్తవ విషయమే... . దేశంలో సుమారు 200 వందే భారత్ స్లీపర్ రైళ్లను భారతీయ రైల్వే యోచిస్తోంది. ఇందులో ఎక్కువ వందే భారత్ రైళ్లు మధ్యప్రదేశ్లోని ప్రధాన మార్గాల్లో నడవనున్నాయి. ప్రస్తుతం 10 వందే భారత్ స్లీపర్ రైళ్ల ఉత్పత్తి పనులు జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా.. మధ్యప్రదేశ్లో వందే భారత్ స్లీపర్ ట్రైన్ ఫీల్డ్ ట్రయల్ రన్ నిర్వహించారు. దీన్ని యుపి నుంచి ఎంపి వరకు రెండు రోజుల పాటు నడిపారు. దీన్ని మధ్యప్రదేశ్లోని కజురహో నుంచి ఉత్తరప్రదేశ్లోని మహోబా రైల్వేస్టేషన్ వరకు నడిపారు. ఝాన్సీ రైల్వే బోర్డ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ మనోజ్కుమార్ సింగ్ తెలిపిన వివరాల మేరకు.. ఈ వందే భారత్ స్లీపర్ ట్రైన్ గత శుక్రవారం మహోబాకు చేరుకుంది. మొదటి ఫీల్డ్ ట్రయల్ రన్లో భాగంగా రైలు వేగం నుంచి మెకానికల్, టెక్నికల్ అంశాలన్నింటినీ పూర్తిగా పరిశీలించారు. అంతేకాదు ఈ ట్రైన్లో "కవచ్ రక్షణ వ్యవస్థ" కూడా పరీక్షించబడింది. ఈ స్లీపర్ వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలులో ఎస్ఆర్డిఓ తో పాటు, రైల్వే, టెక్నికల్ టీమ్, ఐసిఎఫ్ చెన్నై టీమ్ కూడా రైలులో ఉన్నారు.

ఆపై శనివారం రోజున నిర్వహించిన ట్రయల్ రన్లో వందే భారత్ను 115 కిలోమీటర్ల వేగంతో నడిపినట్లు రైల్వే అధికారులు చెబుతున్నారు. అయితే ఆదివారం రోజున దీని వేగాన్ని మరింత పెంచారు. ఈ స్లీపర్ వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలును 130 కిలోమీటర్ల వేగంతో నడిపారు. మహోబా నుంచి కజురహో వరకు విజయవంతంగా ట్రయల్ రన్ ముగిసింది. అయితే భారతీయ రైల్వే ఢిల్లీ–ముంబై మధ్య తొలి వందే భారత్ స్లీపర్ రైలును నడిపేందుకు ప్లాన్ చేస్తోంది. దీనికి కారణం ఏంటంటే ఈ మార్గంలో నిత్యం చాలా రద్దీగా ఉంటుంది. ఈ రెండు నగరాల్లో ప్రయాణికుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి డిమాండ్ కూడా అధికంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు, వందే భారత్ స్లీపర్ ట్రైన్లో మొత్తం 16 కోచ్లు ఉంటాయి. వీటిలో 10 బోగీలు థర్డ్ ఏసీ, సెకండ్ ఏసీ 4 కోచ్లు, ఫస్ట్ ఏసీకి ఒక కోచ్ కేటాయించనున్నారు. వీటితో పాటు 2 సీటింగ్ కమ్ లగేజ్ కోచెస్ కూడా ఉంటాయి. ఈ వందే భారత్ స్లీపర్ రైలు తొలి దశలో గంటలకు 130 కిలోమీటర్ల వేగంతో పట్టాలపై పరుగులు పెట్టనుంది. అనంతరం క్రమం ఈ రైలు వేగాన్ని పెంచేలా ప్లాన్ చేస్తున్నట్లు నివేదికల ద్వారా తెలుస్తోంది. ఈ రైలు గరిష్ట వేగం 160 నుంచి 220 కిలోమీటర్ల వరకు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలపై పరుగులు పెట్టకముందే బుల్లెట్ రైలు గురించి ఓ అప్డేట్ వచ్చింది. ఈ ప్రాజెక్టు కూడా ఢిల్లీ–ముంబై నుంచే ప్రారంభం కానున్నట్లు సమాచారం. 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా ఇప్పటికే స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం దాదాపు పూర్తయ్యింది. గుజరాత్ రాష్ట్రంలోని వడోదర సమీపంలో ఢిల్లీ–ముంబై జాతీయ ఎక్స్ ప్రెస్ హైవేపై ఈ వంతెనను నిర్మించారు.


**మే 2న రాష్ట్ర రాజధాని అమరావతిలో పునర్నిర్మాణ పనుల్ని ప్రారంభించనున్నారని పత్రికలలో చూసాను. ఇప్పుడు మరోమారు ఎందుకు?**

**గంటా జయదేవ్ విజయవాడ**

అవును జయదేవ్గారూ ప్రధాని పర్యటన తో మరోమారు ఎవరు అధికారంలోకి వచ్చినా అమరావతిని కించత్ కూడా కదిపే వీలుకాకుండా ఉండేందుకే ఈ పునరంకిత సభ. ఈ సభకు దాదాపు 5 లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నారు. ప్రధాని మోదీ మే 2న మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరం ఎయిర్పోర్టుకు చేరుకుంటారు. ఈ మేరకు ప్రధాని మోదీ అమరావతి పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ను కూడా విడుదల చేశారు. ప్రధాని మోదీ 2వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరం ఎయిర్పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్లో మధ్యాహ్నం 3.30 గంటలకు అమరావతిలోని హెలిప్యాడ్కి చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రధాన వేదిక వరకు 1.1 కి.మీ. మేర రోడ్డు షోలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటారు.. ఈ రోడ్డు షో 15 నిమిషాలపాటు ఉంటుంది. అనంతరం 3.45 గంటల నుంచి 4 గంటల వరకు అమరావతి పెవిలియన్ను సందర్శిస్తారు. ఆ తర్వాత సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు సభ నిర్వహిస్తారు. అనంతరం అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం సభలో ప్రసంగిస్తారు. ఆ సభను ముగించుకుని సాయంత్రం 5.10 గంటలకు హెలికాప్టర్లో బయల్దేరి గన్నవరం విమానాశ్రయానికి వెళతారు. గన్నవరం నుంచి బయల్దేరి 5.20కి బయల్దేరి ఢిల్లీ వెళతారు. ప్రధాని సభ కోసం మూడు వేదికలు సిద్ధం చేస్తున్నారు అధికారులు. ప్రధాన వేదికపై ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహా మొత్తం 20 మంది ఆసీనులవుతారు. మిగతా వీవీఐపీల కోసం మరో వేదిక ఏర్పాటు చేసి దానిపై 100 మంది ఉంటారు. ప్రధాని సభకు రాష్ట్రం నలుమూలల నుంచి దాదాపు 5 లక్షల మంది ప్రజలు వస్తారని అంచనా వేస్తున్నారు. ప్రజల రాకపోకల కోసం 8 రోడ్లను, 11 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు సభకు రావడానికి వీలుగా ఈ–11, ఈ–13, ఈ–15 రోడ్లతో పాటు సీడ్ యాక్సెస్ రోడ్డు నుంచి రాకపోకలు సాగిస్తారు. ఈ రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలని సిఆర్డిఏ అధికారులను ఆదేశించారు. మంగళగిరి నుంచి రెండు రోడ్లు, తాడేపల్లి నుంచి ఒకటి, వెస్ట్ బైపాస్ నుంచి ఒకటి, ప్రకాశం బ్యారేజి నుంచి రెండు, తాడికొండ నుంచి ఒకటి, హరిశ్చంద్రాపురం నుంచి ఒక రోడ్డు ద్వారా సభా వేదికకు చేరుకోవచ్చని తెలిపారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా, ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# జీవ పరిణామ సిద్ధాంత కర్త డార్విన్

డార్విన్ పేరును తలుచుకుంటే ఎవరికైనా వెనువెంటనే గుర్తుకు వచ్చేది పరిణామ సిద్ధాంతం. భూమిపై జీవజాలము ఏ విధంగా పరిణామక్రమం చెందినది అనే విషయముపై పరిశోధనలు చేసి, జీవ పరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు అయన. ప్రకృతిలో జీవజాతులు వేటికవే ఏక కాలంలో రూపొందినట్లు ఎంతో కాలం నుండి నమ్ముతూ వస్తున్న ప్రజానీకానికి - అదంతా వాస్తవం కాదని ఒక మాతృక నుంచి సకల జీవరాశులు క్రమానుగతంగా పరిణామం చెందుతూ ఏర్పడతాయని, ఈ చర్య అనంతంగా కొనసాగుతూ ఉంటుందని మొట్ట మొదటి సారిగా వివరించినవాడు చార్లెస్ డార్విన్ మాత్రమే. వానరుని నుంచి నరవానరుడు, నరవానరుని నుంచి నరుడు పరిణామ పరంగా ఉద్భవించాడని తెలిపి సంచలనం రేపిన ప్రకృతి శాస్త్రవేత్త చార్లెస్ డార్విన్. చార్లెస్ రాబర్ట్ డార్విన్ (ఫిబ్రవరి 12, 1809 - ఏప్రిల్ 19, 1882) ఇంగ్లాండుకు చెందిన ప్రకృతివాది. డార్విన్ 1809 ఫిబ్రవరి 12న ఇంగ్లండులోని ష్రూస్బరీలో జన్మించాడు. వైద్యుడైన తండ్రి అన్ని సదుపాయాలూ సమకూర్చినా చదువులో రాణించలేదు. ఆయనను మంద బుద్ధిగా ఉపాధ్యాయులు భావించేవారు. ఆయన చిన్ననాటి నుండి కీటకాలను, ఖనిజాలను సేకరిస్తూ రసాయనిక శాస్త్రంలో పరిశోధనలు చేస్తూ ఉండేవాడు. 16 యేండ్ల వయస్సులో వైద్య విద్యను చదవటం కోసం ఆయనను ఎడిన్ బర్గ్ విశ్వ విద్యాలయంలో చేర్పించారు. కాని మత్తు మందులు లేకుండా చేస్తున్న ఆపరేషన్లను చూచి, ఆ చిత్రహింసకు ఆయన కలత చెంది వైద్య విద్యపై మనసు పెట్టి చదవలేక పోయాడు. ఏదో ఒక డిగ్రీ సంపాదించాలనే తండ్రి కోరికపై కేంబ్రిడ్జ్లో తత్త్వశాస్త్ర అధ్య అధ్యయనంలో చేరినా అక్కడా అదే పరిస్థితి. అక్కడి ప్రొఫెసర్ ఓసారి అతడికి 'బీగల్' అనే ఓ నౌక కెప్టెన్ కు పరిచయం చేశాడు. వివిధ దేశాల్లో, దీవుల్లో ఉండే జీవుల పరిశీలనకు అవకాశం ఉంటుందనే ఆలోచనతో డార్విన్ తన తండ్రి వద్దంటున్నా వినకుండా ఆ ఓడ ఎక్కేశాడు. ఆ నౌకాయానంలో డార్విన్ అనేక ప్రాంతాల్లో మొక్కలు, రాళ్లు, శిలాజాలు, కీటకాలు, జంతువులను పరిశీలించి చాలా నమూనాలను సేకరించి ఇంటికి పంపుతూ వచ్చాడు. ఆ పరిశీలనల ఆధారంగానే జీవజాతుల పరిణామ క్రమం పై పుస్తకం రాశాడు. 150 సంవత్సరాల క్రితం రాసిన ఈ గ్రంథం ఇప్పటికీ ప్రామాణికంగా నిలిచి ఉంది. జీవుల్ని ఏదో అతీత శక్తి ఏకకాలంలో సృష్టిం చ.లేదని, అవి వివిధ దశల్లో స్వాభావిక ఎంపిక ద్వారా పరిణామం చెందాయని డార్విన్ సిద్ధాంతం చెబుతుంది. ఇది ఇప్పటి మైక్రో బయాలజీ, జెనిటిక్స్, మాలిక్యులర్ బయాలజీలను సంఘటిత పరచడంలోనూ, డీఎన్ఏ పరీక్షల్లోనూ ప్రముఖ పాత్ర వహిస్తోంది. చార్లెస్ డార్విన్ ప్రతిపాదించిన డార్విన్



లెజెండ్

జీవపరిణామ సిద్ధాంతం భూమి మీది జీవుల పరిణామ క్రమాన్ని తెలియజేస్తుంది. ఆధునిక జీవ శాస్త్రంలో "డార్వినిజం" చాలా మార్పు తెచ్చింది. మూఢ నమ్మకాలను విభే దించడంలో కూడా డార్వినిజం కీలక పాత్ర పోషించింది. మనిషి ఒక రకమైన కోతి జాతి నుంచి పరిణామం చెందుకుంటూ వచ్చాడని, మనిషిని దేవుడు సృష్టించలేదన్న సిద్ధాంతాన్ని తెర మీదకు తెచ్చింది. ఇప్పుడు కూడా సృష్టివాదం పేరుతో డార్వినిజాన్ని వ్యతిరేకించే వాళ్ళు ఉన్నారు. డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం మార్క్సిస్ట్ చారిత్రక భౌతికవాద రచనలకి కూడా ఊపిరి పోసింది. మలేషియా నుంచి రసెల్ వాలేస్ (1823- 1913) అనే వ్యక్తి పంపిన సిద్ధాంత వ్యాసం డార్విన్ వ్యాసం ఒకే విధంగా ఉన్నాయి. డార్విన్ 1844లో తన రచనను, వాలేస్ పంపిన వ్యాసాన్ని లియన్ సొసైటీ జర్నల్కు అందచేశాడు. 1858 జూలై 15న శాస్త్రవేత్తల సమావేశం జరిగింది. ఇరువురి వ్యాసాలు పరిశీలించారు. 1844లో డార్విన్ మొదలు పెట్టగా, వాలేస్ 1858లో రాశాడు. కనుక డార్విన్ ముందు రాసిన ట్టు నిర్ధారించారు. ప్రస్తుతం ప్రపంచంలో కనబడుతున్న రకరకాల ప్రాణులు మొదటి నుంచీ లేవనేది ఈ సిద్ధాంతం యొక్క ప్రధానమైన వాదన. కుక్కలూ, నక్కలూ, తోడేళ్ళూ ఒక జాతివనీ, పిల్లులూ, చిరత పులులూ, పెద్ద పులులూ, సింహాలూ మరొక జాతికి చెందినవనీ, గుర్రాలూ, గాడిదలూ, జీబ్రాలూ ఒకలాంటివే. గతంలో వీటికి తలొక "పూర్వీకుడూ" ఉండి ఉండాలి. ఇంకా వెనక్కెళితే ఈ "ఆదిమ" శునకా నికీ, మార్జాలానికీ, అశ్వానికీ జన్మనిచ్చిన మరేదో మృగం ఉండి ఉంటుంది. ఇంకా ప్రాచీన యుగంలో ఈ క్షీరదాలకీ, తక్కిన చేపలూ, తాబేళ్ళూ, జలచరాలూ, పక్షులూ అన్నిటి ఆవిర్భావానికీ దారితీసిన ప్రాణి ఏదో ఉండే ఉంటుంది. వీటిలో కొన్ని శాకాహారులుగా, మరికొన్ని మాంసాహారులుగా రూపొందడానికి భౌతిక ప్రేరణలూ, పర్యావరణ పరిస్థితులే కారణాలు అయి ఉంటాయి. ఇన్నిరకాల ప్రాణులు "వాటంతట అవే" ఎలా ఉద్భవిస్తాయని వీరి వాదన సాగిపోతుంది. ఉదాహరణకు ఆఫ్రికాలో పుట్టుకొచ్చిన మానవ జాతి క్రమంగా ఉత్తర దిశగానూ, తక్కిన ప్రాంతాలకీ విస్తరించిందని శాస్త్రవేత్తలు ఊహిస్తున్నారు. ఉష్ణోగ్రత దృష్ట్యా తొలి మానవులు నల్లని రంగులో ఉండి ఉంటారని అనుకోవచ్చు. ఉత్తరాన ఎండపొడ తక్కువగా పడే ప్రాంతాలకు వెళ్ళినవారి చర్మం తెల్లగా మారక తప్పలేదు. పూర్తిగా నల్లరంగులో ఉన్న ఒక మానవ సమూహం తెల్లగా మారి పోవడానికి 20 వేల సంవత్సరాలు సరిపోతాయని అంచనా. తక్కిన జంతువుల సంగతి ఎలా ఉన్నా, ఒక్క మనిషి జాతినే తీసుకుంటే, చర్మం రంగూ, ముఖ కవళికలూ అన్నీ మెల్ల మెల్లగా మారడానికి జీవపరిణామ ప్రక్రియలే కారణమని రుజువు అవుతోంది. సరిగ్గా ఆ సమయంలోనే ఆల్ఫ్రెడ్ రస్సెల్ వాలెస్ అనే మరో శాస్త్రవేత్త కూడా డార్విన్ చెప్పిన సిద్ధాంతాన్నే వెలువరించాడు. డార్విన్ కు ఉత్తరం కూడా రాసాడు. 1858 లో వీరిద్దరూ సంయుక్తంగా ఒక పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. కూడా! 1859 లో ప్రపంచ ప్రసిద్ధి పొందిన "ది ఆరిజన్ ఆఫ్ స్పీసిస్ ఆఫ్ నేచురల్ సెలక్షన్" పుస్తకాన్ని చార్లెస్ డార్విన్ వెలువరించాడు. ఈ పుస్తకం విడుదలైన రోజునే అన్ని ప్రతులూ అమ్ముడు పోయి సరికొత్త రికార్డును సృష్టించింది. పరిణామ సిద్ధాంతం జీవజాతుల మధ్య సంఘర్షణ ఉంటుంది. సజాతి సంఘర్షణ, విజాతి సంఘర్షణ, ప్రకృతిలో సంఘర్షణ. ఈ సంఘర్షణలో నెగ్గినవే ప్రకృతి ఎన్నిక చేసిన సార్థకమ జీవులు. ఇవే మనుగడను సాగిస్తాయి. ఈ జీవులలోని వైవిద్యాలే తరాలు మారుతూ పోగా కొత్త జాతుల ఉత్పన్నానికి మూలాధారాలు అవుతాయి. ఇది సంక్షిప్తంగా డార్విన్ పరిణామ వాదం. అయితే సృష్టి సిద్ధాంత వాదులు ఈయన వాదనను సమర్థించరు. అయితే బైబిల్ లో చెప్పినట్లు ఏడు రోజుల లోనే సమస్త సృష్టి, సకల జీవ జలాలు రూపొందించ బడినాయని చెబితే మాత్రం నమ్మడం కష్టం. చార్లెస్ డార్విన్ స్వంత దేశమైన బ్రిటన్ లో డార్వినిజం ఎన్నో ప్రశంశలు అందుకుంది. డార్వినిజం ప్రపంచంలో ఎంతో మంది భౌతిక శాస్త్రవేత్తలని, జీవ శాస్త్రవేత్తలని ప్రభావితం చేసి అధునిక భౌతిక శాస్త్ర విజ్ఞానాన్ని ఎన్నో మలుపులు తిప్పింది. అయితే కొన్ని క్రైస్తవ, ఇస్లామిక్ దేశాలలో డార్వినిజం చాలా వివాదాస్పద మయ్యింది. సృష్టి వాదాన్ని వ్యతిరేకించడం దైవ ద్రోహం అని మతవాదుల వాదన. కొన్ని ఇస్లామిక్ దేశాలలో ఈ సిద్ధాంతాన్ని నిషేదించారు. ఈ సిద్ధాంతం తప్పని, జీవ పరిణామక్రమం జరగలేదని వాదించే వారు కూడా ఉన్నారు.

ఈయన 74 యేండ్ల వయస్సులో మృతి చెందాడు. సర్ ఐజాక్ న్యూటన్ సమాధి దగ్గరే ఆయన కూడా సమాధి చేయ బడింది. డార్విన్ లేకపోయినా ఆయన ప్రతిపాదించిన జీవ పరిణామ సిద్ధాంతం ఎప్పటికీ నిలిచే ఉంటుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

ఆదివారం అనుబంధం

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

20.4.2025

## పాఠకుల లేఖలు



### ముఖచిత్ర కథనం

ఈవారం క్రైస్తవుల పండుగలో ఒకటైన ఈస్టర్ గురించి వివరణలతో కూడిన వ్యాసం ప్రచురించి తెలియని ఎన్నో విషయాలు తెలిపారు. రచయితకు, సంపాదక వర్గానికి, యాజమాన్యానికి ధన్యవాదాలు. సందర్భానుసారంగా మీ కథనాలు బాగున్నాయి. ఇదే పంథా కొనసాగించండి.

**– ఎలకల రవికుమార్, విశాఖపట్నం**
**– లింగమనేని రాజేష్, అనపర్లి**
**–వాడపల్లి గణేష్ కుమార్ హైదరాబాద్**

### సినిమా రివ్యూలు

వారం వారం విడుదలవుతున్న సినిమాలపై మీ విశ్లేషణ బాగుంది. ధన్యవాదాలు. ఓటిటి సినిమాలపై కూడా విశ్లేషణ చేయటం హర్షణీయం.

**–కస్తూరి శివరావు, విజయవాడ**

**–చినవీరభద్రుడు కణపాక, హైదరాబాద్**

### బుడత బాగున్నాడు

చిన్నారి ప్రపంచంలా ప్రచురిత మవుతున్న బుడత పేజీలో చిన్నారులకు వుపయుక్తంగా రచయితలు రాస్తున్న కథలు బాగున్నాయి. అలాగే పజిల్స్ విజ్ఞాన వంతంగా ఉన్నాయి. తెలుగువారి శతకాలు, పద్యాలు అప్పుడప్పుడు మిస్ అవుతున్నాం. తప్పక ప్రచురించండి

**–కోరుట్ల రమాదేవి, తెనాలి**
**–మక్కామల పద్మావతి, హైదరాబాద్**

## నవకవిత్వం

### నేను ఒంటరినే కానీ ఓటమిని కాను

నేను ఒంటరినే కానీ ఓటమిని కాను
తోడులేని యవ్వనంతో
జాడ తెలియని జీవితంతో
గాడి తప్పిన జీవనంలో

తోడు కోసం అలమటిస్తూ
గూడు కోసం తపిస్తూ
స్వచ్ఛత కోసం శ్రమిస్తూ
నిశ్చలత కోసం పరిశ్రమిస్తూ
కవిత్వంతో కాలం వెళ్లదీస్తూ
దీనమైన,దయనీయమైన హృదయంతో
కలలు ఆకాశంలో
కన్నులు కాళ్ళక్రింద
కాలపు చక్రం ముల్లులా గుచ్చుకుంటే

కళ్ళనిండా నీటి ప్రవాహం
గుండె నిండా జాలి ప్రవాహం
మాటలకందని మనసు కోసం
ఊహలకందని ప్రేమ కోసం
శోకంతో, సహృదయంతో ......
నేను ఒంటరినే కానీ ఓటమిని కాను


**చల్లా.రమేష్ కుమార్**
**8431697653**


### పుణ్య భూమి

పల్లవి : నేడే ఈనాడే ధరిత్రీ దినోత్సవం
నేడే ఈనాడే ధాత్రికి ప్రణమిల్లుదాం
**చరణం:**
పచ్చని మొక్కలనే మిక్కిలి నాటేద్దాం పుడమికి ఆయు-
ువునే హాయిగ పోసేద్దాం
పచ్చదనంతో ఈ ధరణినే నింపేద్దాం
వెచ్చదనాన్నే తుదకంతా తరిమేద్దాం
**చరణం:** ప్లాస్టిక్ సంచులనే వాడుట మానేద్దాం
గుడ్డ సంచులనే విరివిగా వాడేద్దాం
వ్యర్థ జలాలనే పరిశుద్ధం చేసేద్దాం
కాలుష్య భూతాన్నే తన్ని తరిమేద్దాం
**చరణం:** జీవన ఎరువులతో భూసారం పెంచేద్దాం
పాడి పంటలతో కలకాలం బ్రతికేద్దాం
జంతు జాలంతో సమతౌల్యం పాటిద్దాం
అంతు చిక్కని రోగాలనే అరికడదాం
**చరణం:** వాహనాలనే అరుదుగానే వాడుదాం
శిలాజ ఇంధనాన్నే పొదుపే చేసేద్దాం
దగ్గరి పనులకు నడకనే చేరుకుందాం
దూర తీరాలకు వాహనాల్లో పయనిద్దాం
**చరణం:** పచ్చని చీరనే భూమాతకి చుట్టేద్దాం
పచ్చని పచ్చికలో పులకించి పవళిద్దాం
స్వచ్ఛ గాలులనే ఈ అవనికి పంచేద్దాం
మంచి నేలనే భావి తరాలకందిద్దాం

**గుండాల నరేంద్రబాబు**
**9493235992**




ఫన్‌చ్ నారు

సూర్య
27.4.2025
ఆదివారం అనుబంధం

# బుడత




## బాలల కథ

బుజ్జి మొక్క %-% నమ్మకానికి మర్మం

ఒక చిన్న గ్రామంలో ఒక పసి మొక్క అరిగిన మట్టిలో మొలిచింది. చుట్టూ ఎండ, కరువూ ఎక్కువగా ఉండేది. ఆ మొక్క పక్కన ఉన్న చెట్లను చూసి భయపడేది. "నన్నెవరు చూసుకుంటారు? నేను ఎలాపెరిగి పెద్ద అవుతాను? " అని చిన్నగా నిట్టూర్పు విడిచింది.

ఆ సమయానికి, పక్కనే ఉన్న ఓ పెద్ద వృక్షం ఆ మొక్కను చూసింది. అది ఎంతో ప్రేమగా చెప్పింది: "ఓ చిన్న బిడ్డా! నీకు నీళ్ళు కావాలా? నీవు భయపడవద్దు. భూమి తల్లి నీకు కావలసినంత త్రాగునీరు, వెలుతురు ఇస్తుంది. కానీ ఒకటే ం నీవు నిన్ను నీవే నమ్మాలి. భగవంతుడి మీద నమ్మకం ఉ ంచు. నీవు నీ పనిని అంటే ం పెరిగే పనిని ం ప్రేమతో చెయ్యి." మొక్క ఆశ్చర్యపోయింది. "అంతేనా? నేను భగవంతుడిని నమ్మితే, నా పెరుగుదల కూడా సులువైపోతుందా?" వృక్షం నవ్వుతూ ఇలా అంది : "అవును! భగవంతుడు అన్నింటిలోనూ ఉన్నాడు. ఈ ఎండ, ఈ గాలిలో, ఈ మట్టిలో కూడా. ప్రతి విషయాన్ని దేవునిగా చూడు. భయపడకుండా పెరిగే ప్రయత్నం చెయ్యి . ఎలాంటి వరద వచ్చినా, ఎండ వచ్చినా, మనస్సు భగవంతుడిపై నిలబెట్టుకుంటే నీవు మళ్లీ లేచి పెరుగుతావు."

ఆ పసి మొక్క ఇక భయపడలేదు. ప్రతి కష్టాన్ని "ఇది కూడా దేవుడిచ్చిన పరీక్ష" అని భావించసాగింది. మట్టిలో ఉన్న తేమను పీల్చింది, ఎండను తట్టుకుంది. కొన్ని నెలల్లో అది చిన్న మొక్కగా, మరి కొన్ని సంవత్సరాల్లో ఒక చిన్న వృక్షంగా ఎదిగింది. ఇక ప్రతి పక్షి దానిపై కూసింది. ప్రతి వాన బిందువు దానిపై పడింది. అది మానవాళికి నీడనిచ్చే చెట్టుగా మారింది. నీతి: భగవంతుడిని నమ్మడం అనేది మన మనస్సు మీద ఆధారపడి ఉంటుంది. ప్రతి




సంఘటనను దేవునిగా చూడాలి. మనం ఏమీ చేసేది కాదు %-% మన పనిని భక్తితో చేయాలి, ఫలితం అతనికే వదలాలి. ఈ జీవితం అనేది 'అకర్తత్వం' మరియు 'అభోక్తత్వం' ద్వారా శాంతిని పొందుతుంది.

**మండా వెంకట అప్పారావు (9347589272)**







## వేమన శతకం

**తలపులోన గలుగు దా దైవమే ప్రొద్దు**
**తలచి చూడనతకు తత్వమగును**
**వూఅకుండ నేర్వునుత్తమ యోగిరా**
**విశ్వదాభిరామ వినుర వేమ!**

## 2032 నాటికి ఆసియా క్రాస్-బోర్డర్ చెల్లింపులు

# $ 23.8 ట్రిలియన్లకు

"ధనం మూలం ఇదం జగత్తు" అనేది ఒక సామెత, దీని అర్థం "ధనం ఈ లోకానికి మూలం". అంటే, డబ్బు ఈ ప్రపంచంలో ప్రతి దానికి మూలమని దీని భావం. మనీ 2020- ఫిన్‌టెక్పరిశ్రమలో ఆవిష్కరణలనుప్రపంచ వ్యాప్తిగావేదికలను కల్పిస్తు ప్రోత్సాహిస్తున్న సంస్థ. ప్రపంచ వ్యాప్తిగాఅనేక వందల ఫిన్‌టెక్సంస్థలతోకలసి పనిచేస్తూ ఫిన్‌టెక్ ఆవిష్కరణలకైకృషి చేస్తున్న సంస్థ.

మనీ20/20 ఆసియా ఫిన్‌టెక్ స్టార్టప్‌లను వినూత్నమైన మరియు అత్యాధునిక పరిష్కారాలనుఅభివృద్ధి చేస్తున్న ప్రపంచంలోని ప్రముఖ ఫిన్‌టెక్ ఈవెంట్ అత్యుత్తమ స్టార్టప్‌ల సమూహాన్ని థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్న గరములోవిలేకరుల సమావేశంలో ఆవిష్కరించింది. ఆర్థిక నిర్వహణ, వెబ్3 టెక్నాలజీ ద్వారా చెల్లింపులు, నిర్మాణ పరిశ్రమకు ఆర్థిక సేవలను మెరుగుపరచడానికి సాంకేతికతను ఉపయోగించడం, మనముఅభివృద్ధి చెందుతున్న కొద్దీ, అత్యంత వినూత్నమైనఆలోచనలు మరియు కంపెనీలు వేగంగాఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్‌లో వృద్ధిని నడిపించాయి."ఈ స్టార్టప్‌లవ్యవస్థాపకులు ఆర్థిక రంగాన్ని అభివృద్ధి చేస్తున్న సృష్టికర్తలు, ఆలోచనాపరులు మరియు ఆవిష్కర్తలు" అని మనీ20/20 చీఫ్ స్ట్రాటజీ అండ్ గ్రోత్ ఆఫీసర్ స్కార్లెట్ సీబర్ అన్నారు.




"ఈ సంవత్సరం మా స్టార్టప్ ఈవెంట్ తదుపరి తరం ఆర్థిక సాంకేతికను,ఆలోచనలను మెరుగు పరచుకన టానికి తమ దృష్టిని ప్రపంచంలోని ఫిన్‌టెక్పరిశ్రమతో పంచుకోవడానికి మరియు నేటి ప్రపంచాన్ని బాగా అర్థం చేసుకోవడానికి వారికి సహాయపడటానికి ఒక గొప్ప వేదిక."

2032 నాటికి ఆసియా క్రాస్-బోర్డర్ చెల్లింపులు $23.8 ట్రిలియన్లకు పెరుగుతాయని మనీ20/20 మరియు %ఖీశజ% ఇంటెలిజెన్స్ అంచనా వేసింది. ఈ వృద్ధి రేటు ప్రపంచ సగటును మించిపోయింది మరియు 2032 నాటికి ప్రపంచ సరిహద్దు ప్రవాహాలలో ఆసియా-పసిఫిక్ వాటాను 36.8%కి పెంచుతుంది.

మనీ20/20 ఆసియా ఫిన్‌టెక్ స్టార్టప్‌లను వినూత్నమైన మరియు అత్యాధునిక పరిష్కారాలనుఅభివృద్ధి చేస్తున్న ప్రపంచంలోని ప్రముఖ ఫిన్‌టెక్ ఈవెంట్ అత్యుత్తమ స్టార్టప్‌ల సమూహాన్ని విలేకరుల సమావేశంలో ఆవిష్కరించింది. ఆర్థిక నిర్వహణ, వెబ్3 టెక్నాలజీ ద్వారా చెల్లింపులు, నిర్మాణ పరిశ్రమకు ఆర్థిక సేవలను మెరుగుపరచడానికి సాంకేతికతను ఉపయోగించడం, మనముఅభివృద్ధి చెందుతున్న కొద్దీ, అత్యంత వినూత్నమైన ఆలోచనలు మరియు కంపెనీలు వేగంగాఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్‌లో వృద్ధిని నడిపించాయి మనీ 2020- ఫిన్‌టెక్పరిశ్రమలో ఆవిష్కరణలనుప్రపంచ వ్యాప్తిగావేదికలను కల్పిస్తు ప్రోత్సాహిస్తున్న సంస్థ. ప్రపంచ వ్యాప్తిగాఅనేక వందల ఫిన్‌టెక్సంస్థలతోకలసి పనిచేస్తూ ఫిన్ టెక్ ఆవిష్కరణలకైకృషి చేస్తున్న సంస్థ డిజిటలైజేషన్ మన ప్రపంచాన్ని మార్చడం ప్రారంభించినప్పుడు, Money 20/20 ప్రపంచ ఫిన్‌టెక్ వ్యవస్థ యొక్క గుండెచప్పుడుగా మారింది. మనీ20/20 యూరప్జూన్ 4-6 తేదీలలో నెదర్లాండ్స్ రాజధానిఆమ్స్టర్డామ్‌లో జరిగే ప్రదర్శన. విశ్లేషణలు మరియు సాంకేతికతలు ఎంత అధునాతనంగా ఉండబోతున్నయోఅన్వేషిస్తుంది 'కస్టమర్ యూనివర్స్ ఆఫ్ వన్' మరియు ఫైనాన్స్‌లో హైపర్-పర్సనలైజేషన్ యొక్క భవిష్యత్తును లోతుగా పరిశీలిస్తుంది

**యుపిఐ - భారత దేశములోఒక గొప్ప ఆవిష్కరణ**

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ద్వారా భారతదేశం ప్రజల క్రెడిట్ యాక్సెస్‌ను సులభతరం చేసింది. 2016లో ప్రారంభించినప్పటి నుండి యూపీఐ మిలియన్ల మందికి డిజిటల్ లావాదేవీలను సులభతరం చేసింది. యుపీఐతో భారతదేశం సాధించిన విజయం ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రఖ్యాత నిపుణులు పేర్కొంటున్నారు. ఈ స్వదేశీ ఫిన్‌టెక్ సొల్యూషన్ పబ్లిక్ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఆర్థికంగా తగ్గించడానికి బ్యాంకింగ్ విధానాలతో ఎలా మార్చిందని, మినహాయింపు, ఆవిష్కరణలను ప్రోత్సహిం చడం, సమానమైన ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం వంటి గురించి వివరిస్తున్నారు.

యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ భారతదేశంలోని ప్రముఖ డిజిటల్ చెల్లింపుల ప్లాట్‌ఫారమ్. భారతదేశంలో డిజిటల్ చెల్లింపులు వేగంగా పెరిగాయి. వినియోగదారులు ఇంటర్నెట్‌లో లావాదేవీలు చేయడానికి అభివృద్ధి చెందుతున్న మార్గాలను ఎక్కువగా అవలంబిస్తున్నారు. ఇతర విషయాలతోపాటు యూపీఐ ప్రయోజనాలు భారతదేశానికి మాత్రమే పరిమితం కాకుండా చూసుకోవడం భారత ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం. 10 కి పైగా దేశాలు ఇతర దేశాలు కూడా దీని వల్ల ప్రయోజనం పొందబోతున్నాయి

ఇప్పటికేభూటాన్, మారిషస్, నేపాల్, సింగపూర్, శ్రీలంక మరియు ఫ్రాన్స్‌తో సహా ఏడు దేశాలలో యుపిఐ చెల్లింపులు ఆమోదించబడుతున్నాయి. బిహెచ్ఐమ్, ఫోన్ పే, పే టిఎం మరియు గూగుల్ పే వంటి మూడవ పక్ష అప్లికేషన్ ప్రొవైడర్లతో సహా ఇరవై యాప్‌లు ఇటువంటి అంతర్జాతీయ లావాదేవీలకు మద్దతు ఇస్తున్నాయి

**డా. వాసిరెడ్డి విజయకుమార్**
**9848647456**

# "ప్రాచీన భారతీయ తత్వ శాస్త్రంలో కౌటిల్య రాజనీతి"

ప్రాచీన భారతీయ రాజనీతి ఆలోచనల సమాహారంలో కౌటిల్యుడు, లేదా చాణక్యుడు, విష్ణుగుప్తుడు అనే పేర్లతో పిలవబడే మహానీయుడు ఒక ప్రముఖ వ్యక్తిగా కీర్తి గడించారు. ఆయన రచించిన "అర్థశాస్త్రం" ప్రాచీన భారతీయ రాజనీతి తత్వశాస్త్రంలో ఒక మైలురాయి. క్రీ.పూ. 4వ శతాబ్దంలో విలసిల్లిన కౌటిల్యుడు కేవలం తత్వవేత్త మాత్రమే కాదు, ఒక వ్యూహకర్త, ఆర్థికవేత్త, మరియు చంద్రగుప్త మౌర్యుడి ఆస్థానంలో సలహాదారుడిగా మౌర్య సామ్రాజ్య స్థాపనకు కారకుడయ్యాడు. "అర్థం" (భౌతిక సంపద మరియు శక్తి) సాధనపై ఆధారపడిన ఆయన వాస్తవిక, కొన్నిసార్లు కఠినమైన రాజనీతి దృక్పథం, "భగవద్గీత" లేదా బౌద్ధ సిద్ధాంతాల వంటి ఇతర భారతీయ సంప్రదాయాల నైతిక ఆదర్శవాదానికి భిన్నంగా ఉంటుంది. అయినప్పటికీ, ఈ వాస్తవికతే కౌటిల్య తత్వశాస్త్రాన్ని శాశ్వతంగా చేస్తుంది, రాజ్యాంగంలో "నీతి" (ఎథిక్స్) మరియు "శక్తి" (పవర్) మధ్య సమతుల్యత గురించి ఆలోచించడానికి మనలను ఆహ్వానిస్తుంది.



"అర్థశాస్త్రం" అనే గ్రంథంలో "ఆర్థిక విషయాల తో పాటు"రాజనీతి", నీతి శాస్త్రం," సైనిక వ్యూహం" (మిలిటరీ స్ట్రాటజీ), మరియు "దౌత్యం"(డిప్లమసీ) వంటి విస్తృత అంశాలను కలిగిన ఒక సమగ్ర గ్రంథం. మాకియవెల్లీతో పోల్చబడినప్పటికీ, కౌటిల్యుడు శక్తిని లక్ష్యంగా కాకుండా, రాజ్య స్థిరత్వం (స్టేట్ స్టెబిలిటీ), "సంపదకు"(వెల్త్ ) ఒక సాధనంగా భావించాడు. ఆయన తత్వశాస్త్రం "సప్తాంగ"(7 అంగాలు) సిద్ధాంతంపై ఆధారపడింది. అవి-రాజు, మంత్రులు, భూభాగం, కోట, ఖజానా, సైన్యం, మరియు మిత్రులు. రాజు ఈ వ్యవస్థకు కేంద్ర బిందువు. జ్ఞానం, నిశ్చయాత్మకత, మరియు జాగ్రత్తలతో "ధర్మం" తో "అర్థం"ను కాపాడాలి. అయితే, రాజ్య శ్రేయస్సు [illegible] గూఢచర్యం(స్పై), వైనం(సైనిక కుట్ర) (కూ), లేదా హత్య(అసాసినేషన్) వంటి వివాదాస్పద పద్ధతులను కూడా ఆయన సమర్థించాడు. "నీతి" మరియు "ఆచరణీయత" మధ్య ఈ సూక్ష్మ సమతుల్యత కౌటిల్యుడిని ప్రత్యేకంగా నిలబెడుతుంది.

కౌటిల్య ఆలోచనల చారిత్రక సందర్భంలో ఆయన సిద్ధాంతాల ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి కీలకం. ఆ కాలంలో భారతదేశం యుద్ధ రాజ్యాలతో నిండిన ఒక విభజిత భూభాగంగా ఉండేది. ఏకీకృత సామ్రాజ్యం గురించిన కౌటిల్య దృష్టి విప్లవాత్మకమైంది, మరియు "అర్థశాస్త్రం" లో వివరించిన వ్యూహాలు దానిని సాధించే మార్గాన్ని చూపాయి. "మండల" సిద్ధాంతం ద్వారా ఆయన సూచించిన దౌత్యం, పొరుగు రాజ్యాలను శత్రువులుగా లేదా మిత్రులుగా గుర్తించే ఆలోచన, ఆధునిక అంతర్జాతీయ సంబంధాలకు (ఇంటర్నేషనల్ రిలేషన్స్) "సమకాలీన దౌత్య" (కాంటీన్ టెంపరరీ డిప్లమసీ) సందర్భంలో ఉపయోగపడుతుంది. అలాగే, రాజ్య నియంత్రిత వాణిజ్యం, పన్నులు, మరియు అవినీతి నిరోధక చర్యలతో కూడిన ఆయన ఆర్థిక విధానాలు, రాజ్య ఆర్థిక ఆరోగ్యాన్ని పౌరులపై భారం లేకుండా నిర్వహించే సమర్థవంతమైన పాలనను ప్రతిబింబిస్తాయి. ఈ ఆలోచనలు ఆధునిక రాజ్య నిర్మాణం మరియు ఆర్థిక నిర్వహణ చర్చలకు ఇంకా సంబంధితంగా అంశాలుగా ఉన్నాయి.

కౌటిల్య తత్వశాస్త్రం "ధార్మిక" ఆధిపత్యం నుండి వేరుగా నిలిచింది. "మనుస్మృతి" లేదా "మహాభారతం" వంటి గ్రంథాలు పాలనను "ధర్మం" చట్రంలో చూడగా, "అర్థశాస్త్రం" మరింత "లౌకిక" (సెక్యులర్ )మరియు హేతుబద్ధ (లాజికల్ /రేషనల్) దృక్పథాన్ని అవలంబించింది. అనేక శాస్త్రాల ప్రాముఖ్యతను గుర్తిస్తూనే, కౌటిల్యుడు తార్కికత మరియు రాజ ఆదేశాలను నిర్ణయాధికారం (డెసిషన్ మేకింగ్) లో సమానంగా ముఖ్యమైనవిగా భావించాడు. "దండనీతి" (పాలన మరియు శిక్షల శాస్త్రం) (అడ్మినిస్ట్రేటివ్ అండ్ పనిష్మెంట్) పై ఆయన దృష్టి ఆ కాలంలో వినూతనమైంది అలాగే అశోకుడి న్యాయం (జస్టిస్) మరియు సంక్షేమ విధానాలపై(వెల్ ఫేర్) ప్రభావాన్ని చూపింది. అయితే, కౌటిల్యుడి భావాలు నైతికంగా సందిగ్ధమైన విధానాలుగా కొందరు పండితులు విమర్శించారు. ఈ చర్చ ఆధునిక రాజనీతిలో కూడా ఇప్పటికీ కొనసాగుతోంది.

కౌటిల్య ఆలోచనలు ఆధునిక పాలకులకు కూడా దిశానిర్దేశం చేస్తాయి. బలమైన నాయకత్వం, వ్యూహాత్మక మైత్రులు, మరియు ఆర్థిక స్థిరత్వంపై ఆయన దృష్టి, సంక్లిష్ట ప్రాపంచిక సవాళ్లను (గ్లోబల్ ఛాలెంజెస్) ఎదుర్కొంటున్న నాయకులకు పాఠాలను అందిస్తుంది. "మండల" సిద్ధాంతం భౌగోళిక రాజకీయాలను (జియో పాలిటిక్స్) అర్థం చేసుకోవడానికి ఒక ఆధారాన్ని అందిస్తుంది, అలాగే అవినీతి నిరోధక (యాంటీ కరప్షన్ బ్యూరో) చర్యలు పాలనలో విఫలం కాకుండా చూస్తాయి. "అర్థం" (ఫైనాన్స్ )మరియు "ధర్మం" (జెస్టిస్) సమతుల్యత ఆధునిక నాయకులకు నీతితో కూడిన నిర్ణయాలు తీసుకోవడంలో మార్గనిర్దేశం చేస్తుంది. కౌటిల్యుడి "అర్థశాస్త్రంలి" భారతీయ రాజనీతి ఆలోచనల లోతును ప్రదర్శిస్తూ, ఈ రోజు కూడా రాజ్య నిర్వహణలో "శక్తి" (పవర్) ని బాధ్యతాయుతంగా ఉపయోగించడం యొక్క అవసరాన్ని గుర్తుచేస్తుంది.

**డాక్టర్.బైశెట్టి కవిత,**
**అసిస్టెంట్ ప్రొఫెసర్, (పొలిటికల్ సైన్స్)KGC (A)హన్మకొండ.**
**9948857326**

సూర్య
www.suryaa.com
27.4.2025
ఆదివారం అనుబంధం

# మతిమరుపు మాయలో పడకండి విటమిన్ కె లోపమే కారణం!

మనిషి శరీరంలోని ఏదైనా అవయవం పని చేయక పోతే నొప్పి, బాధ అనిపిస్తుంది. వెంటనే ఆ అవ-యవం పూర్తిగా బాగు అయ్యేంతవరకు శ్రద్ధ వహిస్తున్న మనిషి, అదే ఉజ్వల మైన భవిష్యత్తును మన కళ్ళ ముందుకు తీసుకు వచ్చే ప్రధానమైన అవయవం మెదడు ను ఎలా వాడుకోవాలో తెలియకనో ఏమో మెదడు పని తీరు పై శ్రద్ధ చూపడం లేదు. మారుతున్న కాలానికి అనుగుణంగా మనిషి జీవితాలు, జీవన విధానాలలో మార్పులు, చేర్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రపంచాన్ని అరచేతి (మొబైల్ ఫోన్) లోనే వీక్షిస్తున్న మనిషికి అప్పుడప్పుడు విచిత్రమైన కష్టాలు తెచ్చిపెడుతున్నాయి. సమయానికి గుర్తుకు రాని యూజర్ ఐడీలు, పాస్ వర్డ్ లు , సీక్రేట్ కోడ్ లతో మతి మరుపు వచ్చిందేమోనని అనుమానాన్ని కూడా మెదడు గుర్తు చేస్తుంది.

మన శారీరక ఆరోగ్యానికి మెదడు ఆరోగ్యానికి విటమిన్లు చాలా ముఖ్యమైనవి. అందులో విటమిన్ కె గురించి చాలా అశ్రద్ధ చేస్తూ ఉంటాం. కానీ ఇది మానసిక స్థిరత్వానికి, జ్ఞాపకశక్తికి కీలక పాత్ర పోషిస్తుంది. ఇటీవలి పరిశోధనలు విటమిన్ కె లోపం మతిమరుపు, డిమెన్షియా వంటి సమస్యలకు దారితీస్తుందని తెలియజేశాయి.

**విటమిన్ కె లోపంతో ఎదురయ్యే మానసిక సమస్యలు:**

విటమిన్ కె లోపం వల్ల మతిమరుపు, అలసట, మానసిక బలహీనత,




అల్జీమర్స్, డిమెన్షియా వంటి మెదడు సంబంధిత వ్యాధులు, డిప్రెషన్, ఆందోళన, నిద్రలేమి, ఒకే విషయాన్ని పదే పదే అడగడం/మరిచిపోవడం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యంలో లోపం, భావోద్వేగ నియంత్రణలో క్షీణత లాంటి అనేక మానసిక సమస్యలు కలిగే అవకాశం ఉంటుంది.

విటమిన్ కె శరీరానికి చేసే ఉపయోగాలు: విటమిన్ కె వల్ల మనిషికి, మనసుకు చాలా ఉపయోగాలు ఉన్నాయి.

రక్తం గడ్డకట్టే ప్రక్రియను ప్రోత్సహిస్తుంది ၊ ఇది గాయాలనుండి రక్షణకు అవసరం. మెదడు నాడీ వ్యవస్థకు శక్తిని అందించి, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. ఆక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గించడంతో మెదడు క్షీణతను నివారిస్తుంది. మూడ్ స్టెబిలిటీ (భావోద్వేగ సంతులనం) లో కీలక పాత్ర పోషిస్తుంది.

విటమిన్ కె లభించే ముఖ్యమైన ఆహారాలు:

విటమిన్ కె కోసం మనం ప్రతి రోజు తీసుకొనే ఆహారం లో ఆకుపచ్చ ఆకుకూరలు (పాలకూర, మునగకూర, తోటకూర), బ్రోకలీ, క్యాబేజీ, అవకాడో, గుడ్లు, పాలు, ఉల్లిపాయలు, శనగలు, పప్పు ధాన్యాలు మొదలగునవి ఉండునట్లుగా జాగ్రత్త తీసుకోవాలి.

**మానసిక ఆరోగ్య రహస్యం:**

వయస్సుతో పాటు విటమిన్ కె శోషణ తక్కువగా జరుగుతుంది. ముఖ్యంగా వృద్ధులలో మతిమరుపు, డిమెన్షియా, ఒత్తిడి సంబంధిత సమస్యలు ఎక్కువగా కనిపించడం ఇదే కారణం కావచ్చు. వయస్సు కాదు, విటమిన్ లోపమే మీ మెదడు శత్రువు. మెదడు మౌనంగా మారకముందే స్పందించండి. మతిమరుపు మొదలైతే%"% ఇక మళ్ళీ గుర్తు రాకపోవచ్చు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు మరియు సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా మానసిక స్థిరత్వాన్ని మెరుగుపర్చవచ్చు.మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోండి ၊ విటమిన్ కె ని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకండి!

**– డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి 9703935321**

**రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్ ၊ సెక్స్ ఎడ్యుకేటర్ ၊ క్లినికల్ న్యూట్రిషనిస్ట్ & డైటీషియన్ | ఫ్యామిలీ కౌన్సెలర్ | స్పెషల్ ఎడ్యుకేటర్ (మెంటల్ రిటార్డేషన్)**

# ఆరోగ్య వ్యవస్థపై డ్రగ్స్ మాఫియా ముప్పు



ప్రపంచంలోనే అతిపెద్ద ఔషధ ఉత్పత్తిదారులలో భారతదేశం ఒకటి. సుమారు 50 బిలియన్ డాలర్ల విలువగల భారత ఔషధ పరిశ్రమ అనేక దేశాలకు జనరిక్ మందులు, టీకాలు సరఫరా చేస్తోంది. కానీ ఈ ఘనత వెనుక ఒక భయానక వాస్తవం కూడా దాగి ఉంది. నకిలీ మందుల అమ్మకాలు పెరిగాయి, డ్రగ్స్ కంట్రోల్ సంస్థల అవినీతికి అంతం లేదు. ఈ డ్రగ్స్ మాఫియాను నియంత్రణలలో ప్రభుత్వ వైఫల్యం లాంటి అంశాలు దేశ ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుతున్నాయి. ఇది ఒక రకంగా భారత ఆరోగ్య వ్యవస్థకే శాపంగా మారు తోంది. 2025 మార్చి నాటికి నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్.పీ.పీ.పీ.)మొత్తం 307 మందుల ధరల ఉల్లంఘనల కేసులను నమోదు చేసింది. ఔషధ ధరల నియంత్రణ చట్టం %-% 2013 ప్రకారం, నియంత్రణలో లేని మందులకు సంవత్సరానికి 10 శాతం కంటే ఎక్కువ ధర పెంచకూడదు. కానీ అనేక సంస్థలు దీన్ని ఉల్లంఘిస్తున్నాయి. ఈ విధమైన ధర పెరుగుదల వల్ల మధ్య తరగతి, పేద కుటుంబాలు ప్రాణాలను కాపాడే మందులను కొనలేని పరిస్థితిలో పడుతున్నారు.

ఇంతటితో ఆగకుండా నకిలీ మందుల వ్యాపారం మరింత భయంకరంగా మారింది. 2022 నవంబరులో ఢిల్లీలో పోలీస్ అధికారులు ఒక అంతర్జాతీయ నకిలీ మందుల ముఠాను పట్టుకున్నారు. వీరు ప్రధానంగా క్యాన్సర్ వంటి ప్రాణాపాయకర వ్యాధులకు అవసరమైన మందులను కల్తీచేసి మార్కెట్లో అమ్ముతున్నారు. ఈ మందుల్లో ప్రధానంగా స్టార్చ్ (పిండి పదార్థం) మాత్రమే ఉండేది. అయితే, వేల రూపాయల ధరలకు వీటిని విక్రయించేవారు. వీరిపై దాడి చేస్తే ఒక వైద్యుడు, మూడు ఫార్మా కంపెనీల యజమానులతో సహా ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు.

2024లో కూడా మరో నకిలీ మందుల ముఠాను ఢిల్లీ పోలీసులు గుర్తించారు. 10 మందిని అరెస్ట్ చేశారు. వీరంతా అంతర్జాతీయ బ్రాండ్లను కాపీ చేసి నకిలీ మందులను తయారు చేసి విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. ఈ సంఘటనలు దేశంలోని ఆరోగ్య వ్యవస్థపై ఎన్నెన్ని ప్రమాదకరమైన విషాన్ని చిమ్ముతున్నాయో స్పష్టంగా చూపిస్తున్నాయి.

ఈ సమస్యలన్నిటికీ మూల కారణం అవినీతి. “సతీ” అనే సంస్థ 2019లో చేసిన అధ్యయనంలో, భారత దేశ ఔషధ సంస్థలు డాక్టర్లకు లంచాలుగా నగదు, ఖరీదైన బహుమతులు, విదేశీ టూర్లు ఏర్పాటు చేయడాన్ని గుర్తించింది. ఫలితంగా డాక్టర్లు కొన్ని కంపెనీల మందులనే కావాలనే రికమెండ్ చేస్తున్నారు. ఇది కేవలం రోగుల ఖర్చును పెంచడమే కాకుండా అవసరం లేని మందుల వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది.ఒకే జబ్బుకు అనేక ఔషధాలు రాయటం వల్ల అవి కడుపులో రసాయనిక చర్య జరిగి అవి వికటించి అనేకులు మరణించిన వార్తలు కూడా చూస్తున్నాము. వీటితో ఉన్న జబ్బులు పోకపోగా... కొత్త రోగాలు తగులు కుంటున్నాయి.

దీనిని నియంత్రించేందుకు ప్రభుత్వం 1950లో ఔషధ నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చింది. అనేక రాష్ట్రాల్లో నూతనంగా ఈ చట్టాన్ని మంజూరు చేసి మందుల ధరల నియంత్రణకు మార్గం వేశారు. అలాగే ‘ఎసెన్షియల్ కమోడిటీస్ ప్రైస్ కంట్రోల్ చట్టం’ కూడా జీవిత రక్షక మందుల ధరల నియంత్రణకు వర్తిస్తోంది. కానీ ఇవన్నీ కాగితాలకే పరిమితం అవుతున్నాయి. వాస్తవంగా ఈ నకిలీ ఔషధాల తయారీ కంపెనీలపై చర్యలు తీసుకునే పరిస్థితి కనిపించడం లేదు.

ఈ సమస్యకు పరిష్కారం కనుగొనాలంటే, కొన్ని ముఖ్యమైన చర్యలు తప్పనిసరి. నియంత్రణ అధికారాలకు శక్తివంతమైన అధికారాలు ఇవ్వాలి.(ఎన్.పీ.పీ.ఏ.), (సీ.డీ.ఎస్.సీ.ఓ.) లాంటి సంస్థల చేత నియంత్రణ మరింత బలంగా నిర్వహించాలి.

ఔషధ మార్కెటింగ్ ప్రాక్టీసులకు చట్టబద్ధ నియమాలు ఉండాలి.(యూనిఫామ్ కోడ్ ఆఫ్ ఫార్మాస్యుటికల్ మార్కెటింగ్ ప్రాక్టీసెస్) ను బలంగా అమలు చేయాలి.నేషనల్ లిస్టు ఆఫ్ ఎసెన్షియల్ మెడిసిన్స్ (ఎన్.ఎల్.ఈ.ఎమ్) ను విస్తరించాలి. మరిన్ని మందులను ధరల నియంత్రణ చట్ట పరిధిలోకి తీసుకురావాలి. సామాన్య ప్రజలకు డ్రగ్స్ నియంత్రణా చట్టాలపై అవగాహన కల్పించాలి. నకిలీ మందుల వల్ల ప్రమాదాలపై ప్రజలకు విద్యా కార్యక్రమాలు సోషల్ మీడియా ద్వారా విద్యా కార్యక్రమాలు చేపట్టాలి.చట్టపరమైన మార్పులు చేయాలి. నకిలీ మందుల తయారీ, డాక్టర్లకు లంచాలిచ్చే కంపెనీలపై కఠినమైన శిక్షలు విధించేలా చట్టాలను సవరించాలి. భారత ఔషధ పరిశ్రమ అంతర్జాతీయంగా తన ప్రతిష్టను నిలబెట్టుకోవాలంటే, ఇలాంటి నైతిక పతనాలను అరికట్టాలి. ప్రజల ఆరోగ్యాన్ని లాభాల కోసమే కాకుండా తక్కువ ఖర్చుతో జనరిక్ ఔషధాలు ప్రతి మెడికల్ షాపుల్లో అందుబాటులో ఉంచితే, తక్కువ ధరకు, నాణ్యమైన ఔషధాలు లభిస్తాయి. ప్రజారోగ్య వ్యవస్థలపై ప్రజలకు విశ్వాసం పెరుగుతుంది. మన ఆరోగ్య భద్రతకు ప్రజలు, ప్రజా సంఘాలు చైతన్య వంతగా ఉంటే ఈ డ్రగ్ మాఫియా మోసాలు కొంతమేరకైనా అదుపులో పెట్టవచ్చు.

**డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.**

**9849328496.**




# పంజా విసిరిన ఉగ్రవాదం

# విలపించిన కాశ్మీరం

**రాజ్యాంగంలోని 370వ అధికరణ రద్దు తరవాత జమ్మూకశ్మీర్ క్రమేపీ తెరిపిన పడుతోంది. ఉగ్రవాద కార్యకలాపాలు తగ్గుముఖం పట్టాయి. కశ్మీర్ లోయలో ప్రశాంత పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇంతలోనే పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు మళ్లీ పంజా విసిరారు. పర్యాటకులే లక్ష్యంగా పహల్గాంలో భయానక దాడికి తెగబడ్డారు.**

అమెరికా,రష్యా లాంటి అగ్రరాజ్యాల ఖండనలతో,సానుభూతి వచనాలతో భారత్ లో ఉగ్రవాదుల ఆగడాలు ఆగునా? సుమారు ఏడున్నర దశాబ్దాలుగా భారత్ లో ఉగ్రవాదులు సాగిస్తున్న నరమేథం నిలువరింపబడుతుందా? అమెరికా,రష్యా,ఇజ్రాయిల్ దేశాల మాదిరిగా ఉగ్రవాదులను అంతమొందించే శక్తి సామర్థ్యాలు భారత్ కు లేవా? అనే ప్రశ్న ప్రస్తుతం దేశ పౌరుల మదిలో అంకురిస్తున్నది. భారత్ ను ఇబ్బందులు పెడుతున్న ఉగ్రవాదుల మదమణిచే చర్యకు భారత్ పూనుకుంటుందా? అందమైన కాశ్మీరం ఆనందంలో మునిగి తేలుతుండగా,ప్రకృతి పారవశ్యంలో పర్యాటకులు ఆనంద డోలికల్లో విహరిస్తుండగా మానవత్వం మచ్చుకైనా కానరాని ముష్కరుల తూటాలకు పలువురు మృత్యువు ఒడికి చేరారు. అమాయకుల రుధిరంతో పచ్చని పహల్గాం ఎరుపెక్కింది. అమర్ నాథ్ యాత్రకు శ్రీకారం పలుకుతున్న కాశ్మీర్లోని పహల్గామ్ పేరొందిన పర్యాటక కేంద్రం. ఇదొక హిల్ స్టేషన్. పహల్గాం బైసరన్ లోయ స్విట్జర్లాండ్ కు ప్రతిరూపంగా పేర్కొంటారు. ఆహ్లాదకరమైన వాతావరణంతో మదిని పులకరింప చేసే అందమైన పర్యాటక ప్రాంతం ముష్కరుల నరమేథంతో మూగబోయింది. ప్రాణాలు కోల్పోయిన వారి బంధువుల ఆక్రందనలు మిన్నంటాయి. క్షతగాత్రుల దేహాలు రక్తంతో తడిసిపోయాయి. బైసరన్ లోయలో అందమైన ప్రకృతి అలజడికి లోనై విలపించింది. సైనికుల దుస్తుల మాటున పొంచి ఉన్న మృత్యువును గమనించలేని పర్యాటకులు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఓలలాడుతుండగా ఓర్వలేని ఉగ్రమూక పంజా విసిరి, 28 మంది పర్యాటకులను కర్కశంగా బలితీసుకుంది. దొంగే దొంగ అన్నట్టుగా... ఉగ్రవాదులను ప్రోత్సహిస్తూ, భారత్ పై గత 77 సంవత్సరాలుగా అనునిత్యం కయ్యానికి కాలుదువ్వుతున్న పాక్ ప్రేరిత ఉగ్రవాదం పై ప్రపంచం దృష్టి సారించక పోవడమే ఈ నర మేథానికి కారణం.నాగరికత వెల్లివిరిసిన నేటి ప్రపంచంలో మనుషుల రక్తం త్రాగే ఉగ్రవాద మూకలు వికృతంగా,క్రూరంగా ప్రవర్తించడం మానవత్వానికే మాయని మచ్చ. ప్రపంచమంతా ఉగ్రవాదాన్ని అసహ్యించుకుంటున్నా





"నవ్విపోదురు గాని నాకేటి సిగ్గు" అనే రీతిలో ప్రజలు అసహ్యించుకుంటున్నా, బరితెగించి, అమాయక ప్రజలను కాల్చి చంపుతున్న ఉగ్రవాదులు నేటి ఆధునిక సమాజంలో జీవించడానికి అనర్హులు. ఉగ్రవాద మూకలతో అంటకాగుతూ పాము పడగ నీడలో నిద్రపోవాలనే ఆలోచన రావడమే పాక్ మూర త్వం. ఉగ్రవాదులకు అండగా నిలబడుతూ పాక్ సాధించేదేమీ ఉండదు. ప్రస్తుతం పాక్ అస్థిత్వానికే ముప్పు ఏర్పడింది. పాక్ పతనమౌతూ, భారత్ ను నాశనం చేయడానికి ప్రయత్నించడం" తాను చెడిన కోతి వనమంతా చెడగొట్టిన..." చందంగా ఉంది. అపారమైన ఖనిజ వనరులతో అలరాడుతున్న బలూచిస్తాన్ ను చైనా కు అప్పగించే విధంగా ఆర్థిక కారిడార్ నిర్మాణానికి చైనాకు పాక్ అనుమతినిచ్చి, భారత్ సమగ్రతను ప్రశ్నార్ధకం చేయబూనడం క్షమార్హం కాదు. ఆర్థిక పతనంతో పాక్ ప్రజలకు భిక్షాటనను ఒక వృత్తిగా ప్రవేశ పెట్టిన పాకిస్తాన్ స్వయంగా అమ్మకానికి సిద్ధంగా ఉన్నట్టు వార్తలు వెలువడుతున్నాయి. పాక్ లో ఏర్పడిన ఆర్థిక సంక్షోభమే దీనికి ఒక కారణం కావచ్చు.వ్యక్తులను,వ్యవస్థలను నిర్వీర్యం చేసి,ఆర్థిక మూలాలను ధ్వంసం చేయడమే కాకుండా అమాయక ప్రజల ప్రాణాలను అలవోకగా బలితీసుకుంటూ,నిరంతరం అశాంతిని ప్రజ్వలింపచేస్తున్న పాక్ పాలకుల దుర్నీతిని

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
27.4.2025



ప్రపంచమంతా ఏవగించుకుంటున్నది. మానవత్వం నశించిన కరడు గట్టిన పైశాచిక వాదులను సమూహాలుగా ఏర్పాటు చేసి, ఇతర దేశాల్లోమారణహోమం సృష్టించడమే ధ్యేయంగా ఏర్పాటయిన విధ్వంసకారక సంస్థలే ఉగ్రవాద సంస్థలు.ఇతర దేశాల భూభాగాలను ఆక్రమించుకోవాలనే దురుద్దేశంతో అశాంతిని సృష్టించే సామ్రాజ్యవాద శక్తులు ఒకవైపు,అకారణ కలహాలతో నిరంతరం ప్రజల ప్రాణాలను బలితీసుకుంటూ ఏదో సాధించాలన్న తపనతో మానవత్వాన్ని మంటగలిపి,ఆ మంటల్లో చలికాసుకునే పైశాచికత్వం మరోవైపు ప్రపంచంలో ప్రబలిపోతుండడం విచారకరం.మానవత్వపు ఛాయలు విచ్ఛిన్నకారుల మనస్సుల్లో మచ్చుకైనా కానరావు. కరడు గట్టిన రాక్షసత్వమే నైజంగా బ్రతికే ఉగ్రవాదులను విప్లవకారులుగా,సంస్కర్తలుగా కీర్తించే దేశాలకు,ఉగ్రమూకలకు వత్తాసు పలుకుతూ,వారు సాగించే ఘోరహింసాకాండకు ఆర్థికంగా, నైతికంగా సహకరించే దేశాల అనైతిక పోకడలను వర్ణింపతరం కాదు. సామ్రాజ్యవాదంతోనో, స్వేచ్ఛ పేరుతోనో అమాయకుల కుత్తుకలను ఖండించే దుశ్చర్యలకు పాల్పడే తీవ్రమైన కర్కశవాదాన్నే ఉగ్రవాదమని నిర్వచించవచ్చు.చాలామంది ఉగ్రవాదులకు తమ కార్యకాలాపాలకు సంబంధించి సహేతుకమైన కారణం కనిపించదు.కొంతమంది ప్రోద్భలంతోనో,వారిచేత ప్రేరేపించబడిన తీవ్రమైన మానసిక భావజాలంతోనో ఉగ్రవాదులుగా మారిన వారు కొందరైతే...ఉగ్రవాద శిబిరాలను నడుపుతూ ఇతర దేశాల నుండి ఇబ్బడి ముబ్బడిగా వచ్చి పడుతున్న ధన,కనక,వస్తువాహనాలపై మోజుపడి స్వార్థ పూరితమైన లక్ష్యాలతో ఉగ్రవాదులను పెంచి పోషించే వారు మరికొందరు ప్రపంచాన్ని అశాంతికి గురిచేస్తున్నారు. ఉగ్రవాదం కూడా కొంతమందికి ఉపాధినిచ్చే ముడిసరుకుగా మారడం అత్యంతహేయం. ఆంగ్లేయుల విభజన వాదంతో ముస్లిం ప్రజల్లో నెలకొన్న అపోహల వలన, నాటి పాలకుల ఉదాసీన వైఖరి వలన భారతదేశ విభజన జరిగిన మాట వాస్తవం.చైనా,ఇండియా, ఆఫ్ఘనిస్తాన్,ఇరాన్,అరేబియా సముద్రం సరిహద్దులుగా ఉన్న పాకిస్తాన్ 1947లో భారత్ నుండి విడిపోయి స్వతంత్ర దేశంగా ఆవిర్భవించింది. మహమ్మదాలీ జిన్నా నాయకత్వం లోనే భారత దేశం మత ప్రాతిపదికన విడిపోయింది. పాక్ ఒక స్వతంత్ర ఇస్లామిక్ దేశంగా ఏర్పడింది. విభజించు...పాలించు అనే ఆంగ్ల విధానానికి అనుగుణంగా ఆంగ్లేయుల చిచ్చు కారణంగా భారత్ లోని హిందూ ముస్లింలలో చీలిక ఏర్పడింది. పాక్ స్వతంత్ర దేశంగా అవతరించినా భారత్ పై నిరంతరం కయ్యానికి కాలు దువ్వుతూనే ఉంది. పాక్ పాలకుల దుశ్చర్యలతో విసిగి పోయిన ఆ దేశ ప్రజల్లో అసహనం పెరిగిపోయింది.పాక్ ప్రజల్లో గూడుకట్టుకున్న స్వతంత్ర కాంక్ష ఉవ్వెత్తున లెగిసింది. బలూచిస్తాన్, సింధ్ ప్రాంతాలు పాక్ నుండి స్వేచ్ఛను కోరుకుంటూ స్వతంత్ర దేశాలుగా విడిపోవడానికి ప్రయత్నిస్తున్నాయి. ఖబర్ పఖ్తుంఖ్వా ప్రాంతం ఆఫ్ఘనిస్తాన్ లో విలీనమయ్యే అవకాశముంది. పాక్ ఆక్రమిత కాశ్మీర్ భారత్ లో విలీనమయ్యే రోజులు దగ్గరలో ఉన్నాయి. ఈ పరిస్థితి నుండి గట్టెక్కడం చేతగాక ప్రజల దృష్టిని,ప్రపంచం దృష్టిని మరల్చడానికి కాశ్మీర్ లో రక్తపాతం సృష్టించడానికి నిరంతరం విధ్వంస ప్రణాళికలు రచిస్తూ, అమాయప్రజల రుధిరాన్ని ఆస్వాదిస్తూ, కర్కశమూకల వికృత ఆగడాలకు అడ్డాగా మారి,లష్కరే తోయిబా వంటి అనుబంధ ఉగ్రవాద సంస్థలకు ఊతమిస్తున్న దాయాది దేశం తమ పాపకృత్యాలకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.రాయబారాలతో,ఒప్పందాలతో రాజీ పడని మనస్తత్వాలకు దండోపాయమే శరణ్యమన్న సూత్రం ఉరిమురిమి చూసే ఉగ్రదేశమైనపాకిస్థాన్ కు అన్వయించక తప్పదు.భారత్ ను ఇబ్బందుల పాలు చేస్తున్న పాక్ కు కాలమే తగిన సమాధానం చెప్పాలి. రక్తపాతం ఏనాటికీ సమస్యలకు పరిష్కారం కాదన్న సత్యం త్వరలోనే పాక్ కు అవగతమవుతుంది. పహల్గాం లో జరిగిన నరమేధంతో పాక్ ఏరికోరి కష్టాలను కోరితెచ్చుకున్నట్టే, ఈ సంఘటను మోడీ సర్కార్ చూస్తూ ఊరుకుంటుందనుకోవడం భ్రమ మాత్రమే. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రజలు తమ భూభాగాలను భారత్ లో విలీనం చేయాలని కోరుకుంటున్న తరుణంలో పాక్ పై భారత్ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్

## 20 నిమిషాల తేడా.... అదే వారి ప్రాణాలుకాపాడింది



భూతల స్వర్గం జమ్మూ కశ్మీర్‌లో మరోసారి పాక్ ప్రేరేపిత ముష్కర మూకలు మరోసారి పేట్రేగిపోయారు. మినీ స్విట్జర్లాండ్‌గా గుర్తింపు పొందిన అనంత్‌నాగ్ జిల్లా పహల్గాం బైసరన్ లోయలో పర్యాటకులపై పంజా విసిరి.. కాల్పులకు తెగబడ్డారు. బైసరన్ లోయలోని మైదానంలో విహరిస్తున్న పర్యాటకులను చుట్టిముట్టి విచక్షణారహితంగా ఉగ్రవాదులు జరిపిన కాల్పుల ఘటనలో మొత్తం 28 మంది ప్రాణాలు కోల్పోయారు. మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి కేవలం పురుషులే లక్ష్యంగా ఈ దాడికి తెగబడ్డారు. జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా బైసరన్ లోయలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిలో 28 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇటీవలి కాలంలో పౌరులపై జరిగిన అత్యంత భయంకరమైన దాడి ఇదే. దీనిని అమెరికా, రష్యా అధ్యక్షులు ట్రంప్, పుతిన్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనలో మహారాష్ట్రకు చెందిన ఓ కుటుంబం త్రుటిలో ప్రాణాలతో బయటపడింది. ‘20 నిమిషాల తేడా... అదే మా ప్రాణాలను కాపాడింది’ అని వారు తెలిపారు. ‘ఈ ఘటన జరగడం మేము అక్కడి నుంచి బయలుదేరిన కొద్ది క్షణాల్లోనే జరిగింది.. మేము కాల్పుల శబ్దం చాలా సేపు విన్నాం... అందరూ అక్కడి నుంచి పారిపోవడానికి ప్రయత్నించారు. మేము సంఘటనా స్థలం నుంచి 20 నిమిషాల దూరంలో ఉన్నాం.. మేము వెనక్కి తిరిగి చూడలేకపోయాం.. అక్కడి నుంచి తప్పించుకోవడమే మా లక్ష్యం’ అని నాగ్‌పూర్‌కు చెందిన వ్యక్తి ఓవార్తా సంస్థకు చెప్పారు. “ఎగ్జిట్ గేట్ చాలా చిన్నది... కేవలం నాలుగు అడుగులు మాత్రమే ఉంది. చాలా మంది అక్కడ ఉన్నారు” అని ఆయన చెప్పారు. నేను, నా భార్య, కుమారుడితో కలిసి పరుగెత్తానని తెలిపారు. ‘నా భార్య, కుమారుడి భద్రత గురించే నేను ఆలోచించాను... నా భార్యకు కాలు విరిగిపోయింది” అని ఆ వ్యక్తి పేర్కొన్నారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతోన్న అతడి భార్య మాట్లాడుతూ.. “కాల్పులు జరుగుతున్నాయని పర్యాటకులు అరవడం మొదలుపెట్టారు.. ముందుకు వెళ్లండి అని చెప్పారు.. వెనుక నుంచి పరుగెత్తుకుని రావడంతో తోపులాట మొదలంది... మేము వెనక్కి తిరిగి చూడలేదు. చిన్నపిల్లలూ ఉన్నారు. మేము బయటకు రావడానికి చాలా కష్టపడ్డాం’ అని ఆమె చెప్పారు.వాహీద్ అనే టూరిస్ట్ గైడ్ మాట్లాడుతూ.. కాల్పులల్లో గాయపడిన వారిని గుర్రాలపై తీసుకెళ్లారని తెలిపారు. అక్కడ నేలపై కొన్ని మృతదేహాలు పడి ఉన్నాయి అని అతడు వెల్లడించారు. జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. ఇటీవలి కాలంలో పౌరులపై జరిగిన దాడుల్లో ఇదే అతిపెద్దది’ అన్నారు. పర్యాటకులపై దాడి అత్యంత హేయమైంది.. ఈ దాడికి పాల్పడినవారు మానవత్వం లేని మనుషులు.. వారికి తగిన శిక్ష ఖచ్చితంగా పడాల్సిందే’ అని ఉద్ఘాటించారు.ప్రస్తుతం సౌదీ అరేబియా పర్యటనను అర్ధాంతరంగా ముగించుకున్న ప్రధాని మోదీ.. హుటాహుటిన బుధవారం ఉదయం ఢిల్లీకి చేరుకున్నారు. అంతకు ముందు హోం మంత్రి అమిత్ షాకు కాల్ చేసి సంఘటన స్థలానికి వెళ్లాలని ఆదేశించారు. దీంతో అమిత్ షా మంగళవారం రాత్రి 9 గంటల తర్వాత శ్రీనగర్‌కు చేరుకున్నారు. ఈ క్రూరమైన చర్యకు పాల్పడినవారిని వదిలిపెట్టబోమని, కఠిన చర్యలు తీసుకుంటామని అమిత్ షా ఉద్ఘాటించారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన హృదయాన్ని కలచివేసిందని, దేశమంతా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏకమై ఉందని ఆయన పేర్కొన్నారు. కేంద్రం దీనికి బాధ్యత తీసుకోవాలని కోరారు.



సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
27.4.2025




లేకుండా జమ్మూ కాశ్మీర్ పరిపూర్ణత్వం కాలేదని, త్వరలో పి. ఓ.కె భారత్ లో విలీనమౌతుందని భారత విదేశాంగ మంత్రి జై శంకర్ కొద్దినెలల క్రిందట పేర్కొనడం ఈ సందర్భంగా గమనించాలి. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కూడా పిఓకె ప్రజలను పాకిస్తాన్ విదేశీయులుగా భావించి చిన్న చూపు చూస్తున్నదని, తమ దేశంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్ విలీనమైతే స్వంత ప్రజల్లా చూస్తామని చెప్పడాన్ని బట్టి చూస్తే త్వరలోనే భారత్ లో పాక్ ఆక్రమిత కాశ్మీర్ విలీనం కావడం ఖాయమని అవగతమవుతున్నది. అయితే భారత్ యుద్ధం చేసి పాక్ ఆక్రమిత భూభాగాలను స్వాధీనం చేసుకుంటుందా? పాక్ పాలకులే స్వయంగా తాము ఆక్రమించిన భూభాగాలను భారత్ కు అప్పగిస్తారా? ప్లెబిసైట్ ద్వారా ప్రజలే తమ నిర్ణయాన్ని ప్రకటిస్తారా అనే విషయం స్పష్టం కావలసి ఉంది. పాక్ ఆక్రమిత కాశ్మీర్ పై భారత్ యుద్ధానికి దిగవచ్చనే సంకేతాలు కూడా వెలువడుతున్నాయి. ఆర్టికల్ 370 తొలగించిన తర్వాత భారత్ చేయబోయే అతి పెద్ద సాహసం పాక్ ఆక్రమిత కశ్మీర్ ను వశపరచుకోవడమే.అయితే ఇది ఎంత వరకు సాధ్యమో ఊహించలేం. పహల్గాం మారణకాండ ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో వేచి చూడాలి

**-సుంకవల్లి సత్తిరాజు.**
**9704903463.**

# కథలు వినడం వల్ల ప్రయోజనాలు ఎన్నో !

## (27 ఏప్రిల్ "జాతీయ కథలు చెప్పే దినోత్సవం" సందర్భంగా)

కథలు చెప్పడం అనాదిగా వస్తున్న సదాచారం. చిన్నతనంలో పిల్లలు అన్నం తినడానికి మారాం చేస్తే "అనగనగా ఒక రాజు" అంటూ నీతి కథలు చెప్పేవాళ్లు. అమ్మ, నాన్న, తాత, నాన్నమ్మ లేదా అమ్మమ్మలు కథలు చెబితే జోలపాట వలె వింటూ నిద్రలోకి జారుకునే వారు చంటి పిల్లలు. అమ్మమ్మ కథలు పిల్లల జీవితాలను మార్చుతాయని సామెత కూడా ఉన్నది. నేటి డిజిటల్ యుగంలో కథలు చెప్పే ఓపిక పెద్దలకు, కథలు వినే శ్రద్ధ పిల్లల్లో క్రమంగా తగ్గుతోంది. అన్ని వయస్సుల వారికి కథలు వినడం చాలా ఇష్టంగా ఉండేది. ముఖ్యంగా పిల్లలు నీతి కథలు, నాటి చందమామ కథలు, అలనాటి బాలమిత్ర కథలు వినడానికి ఆసక్తి చూపే వారు. నాటి ఉమ్మడి కుటుంబాల్లో తాతలు, అమ్మమ్మలు, నాన్నమ్మలు ఆయా కుటుంబాల్లోని పిల్లలు, యువతకు రామాయణ మహాభారత కథలను ఆసక్తికరంగా వివరించే వారు. ఆ కథలను జీర్ణించుకున్న పిల్లలు తమ మనో విస్తృతిని పెంచుకుంటూ సన్మార్గంలో నీతి నియమాల చట్రంలో గౌరవంగా జీవించే ప్రయత్నాలు చేసేవారని మనకు తెలుసు. తరతరాలుగా కథలు ఒకరి నుంచి మరొకరికి చెప్పబడుతూనే ఉన్నాయి, విలువల బోధనలు జరుగుతూనే ఉన్నాయి. ఇలా రాబోయే తరానికి జీవన విలువలను పరిచయం చేయడానికి కథలు చెప్పడం ఎంత ముఖ్యమో తెలపడానికి ప్రతి ఏట ఏప్రిల్ 27న "జాతీయ కథలు చెప్పే దినోత్సవం" లేదా "నేషనల్ టెల్ ఏ స్టోరీ"ని పాటించడం ఆనవాయితీగా మారింది.



**కథలు వినడం, చెప్పడం వల్ల పలు ప్రయోజనాలు:**

కథలు అనేక రకాలుగా ఉంటాయి. మనం ఒక పుస్తకం చదివి లేదా మన అనుభవం నుంచి తెలుసుకొని మరో తరానికి చెప్పడం పెద్దల బాధ్యత అని మరువరాదు. చిన్నతనంలో విన్న పిల్లలు కథలు చెరగని ముద్రలు వేస్తూ జీవితాంతం వారికి మార్గనిర్దేశనం చేస్తాయి. మన బంధువుల్లో లేదా మిత్రుల కుటుంబాలకు చెందిన పిల్లలు, యువతతో నీతి కథలు పంచుకోవడం ఒక సదాచారమే కాదు అది వారి జీవితంలో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. కథలు చెప్పడం వల్ల చెప్పిన వారికి, విన్న వారికి మధ్య సత్సంబంధాలు నెలకొంటాయి. అమెరికాలో ప్రారంభమైన "జాతీయ కథలు చెప్పే దినం" సందర్భంగా ప్రజలు కథలు ఇతరులకు పంచుకోవడం వల్ల భావోద్వేగాల నియంత్రణ కమ్యూనికేషన్, క్రియేటివిటీ, అవగాహన, ఆత్మవిశ్వాసం, మనో విస్తృతి, ఒకరినొకరు కనెక్ట్ కావడం, సామాజిక వాతావరణం సృష్టించడం, ఆలోచనాశక్తి పెరగడం, విమర్శనాత్మక ఆలోచనలు ప్రోత్సహించబడడం, భాషపై పట్టు, ప్రేరణ, కొత్త పరిచయాలు, సృజనాత్మక, వినడమనే సుగుణం, సంస్కృతీ వారసత్వాల వితరణ, వాక్కు, కొత్త ఆలోచనలు పురుడు పోసుకోవడం, దయ/సహానుభూతి, ఆశావహ దృక్పథం, ప్రపంచాన్ని చూసే దృక్కోణం, ఇతర నైపుణ్యాలు లాంటివి పెరుగుతాయి.

**మౌఖిక కథల నుంచి ఏఐ కథల వరకు..:**

కథలు చెప్పడంలో మౌఖిక, డిజిటల్, దృశ్య, వ్రాతపూర్వక రూపాలు ఉన్నాయి. సినిమాలు, పుస్తకాలు, కవితలు, పాటలు, పెయింటింగ్లు కూడా కథలు చెప్పే రూపాల్లోకి వస్తాయి. మౌఖిక కథలు చెప్పడం అంటే పురాణ పద్యాలు, శ్లోకాలు, ప్రాసలు, పాటలు లాంటి రూపాలు ఉండవచ్చు. కథలు చెప్పడం పట్ల మక్కువ ఉంటే అనేక కెరీర్ అవకాశాలు (స్క్రీన్ రైటర్, సృజనాత్మక రచయిత, సినీ దర్శకులు, వీడియో గేమ్ రచయితలు, కంటెంట్ స్ట్రాటజిస్టులు, పాడ్కాస్ట్ నిర్మాతలు, స్టోరీబోర్డ్ కళాకారులు, యానిమేటర్స్ లాంటి) కూడా ఉంటాయి.

ఒకప్పుడు మనుషులు మాత్రమే చెప్పే కథలను నేడు ఏఐ విప్లవంతో ఆసక్తికరంగా, ఆకర్షణీయంగా చెప్పడం చూస్తున్నాం. సాంకేతికత, సృజనాత్మకత కలయికతో ఏఐ తన పరిధిని విస్తరిస్తోంది. ఇది మరింత గొప్ప, వైవిధ్యమైన కథనాలకు దారి తీస్తున్నది.

తల్లితండ్రులు, పెద్దలు తమ డిజిటల్ ప్రపంచపు నీలి తెరల్లోంచి కొంత సమయం తీసుకొని తమ పిల్లలకు కథలు చెప్పడానికి వెచ్చించాలి. పిల్లల్లో వినే కళను కూడా పెంచండి. నేటి పెద్దలు కొంత వరకు తమ పిల్లలకు కథలు చెప్పడం నేర్చుకోవాలి. కథలను వింటూ ఎదిగిన పిల్లల వ్యక్తిత్వం ఇతర పిల్లల కన్న విలక్షణంగా ఉంటుందని గమనించాలి.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.




అక్షయ్ కుమార్, ఆర్ మాధవన్, అనన్య పాండే ప్రధాన పాత్రల్లో నటించిన 'కేసరి 2' ఎట్టకేలకు ఈరోజు అంటే ఏప్రిల్ 18న థియేటర్లలో విడుదలైంది. ఈ సినిమాకు కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మించగా, కరణ్ సింగ్ త్యాగి దర్శకత్వం వహించారు. దీనిని 1919లో జరిగిన జలియన్ వాలాబాగ్ మారణకాండకు కారణమైన కీలక వ్యక్తులలో ఒకరైన మైఖేల్ ఓ'డ్వైర్ పై కేసు పెట్టిన సి. శంకరన్ నాయర్ జీవితం ఆధారంగా రూపొందించారు. మరి వరుస ఫ్లాపులతో సతమతం అవుతున్న అక్షయ్ కు ఈ మూవీ స్ట్రాంగ్ కంబ్యాక్ ఇచ్చిందా? దేశభక్తి కథాంశంతో సాగే ఈ కోర్టు రూమ్ డ్రామా ఎంత వరకు మెప్పించింది ? అనేది రివ్యూలో తెలుసుకుందాం.

**కథ:** ఈ చిత్రం జలియన్ వాలాబాగ్ మారణకాండ వెనుక దాగున్న సత్యాన్ని బహిర్గతం చేయడానికి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి, వారిని కోర్టుకు తీసుకువచ్చిన న్యాయవాది, రాజకీయ నాయకుడు, బ్రిటిష్ వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు చెట్టూర్ శంకరన్ నాయర్ జీవితం ఆధారంగా రూపొందించారు. అయితే బ్రిటిష్ ప్రభుత్వంలోనే ఉన్నాడు అన్న ధీమాతో ఈ కుట్రను ఇన్వెస్టిగేట్ చేయమని శంకరన్ కు అప్పగిస్తారు. కానీ ఇన్వెస్టిగేషన్ లో బుర్ర బద్దలయ్యే నిజాలు బయట పడతాయి. దీంతో ఆయన స్వయమగా బ్రిటిష్ జనరల్ ఓ'డయ్యర్ క్రూరత్వాన్ని ప్రపంచానికి ఛాటి చెప్పాలని డిసైడ్ అవుతాడు. మరి ఈ విషయాన్ని ఆయన ఎలా బయటపెట్టాడు? అందులో ఎదురైన సవాళ్ళు ఏంటి? అనే ఆసక్తికరమైన కథను తెలుసుకోవాలంటే థియేటర్లలో 'కేసరి 2' చూడాల్సిందే.

**విశ్లేషణ:** రఘు అండ్ పుష్ప పలాట్ రాసిన "ది కేస్ దట్ షుక్ ది ఎంపైర్: వన్ మ్యాన్స్ ఫైట్ ఫర్ ది ట్రూత్ ఎబౌట్ ది జలియన్ వాలాబాగ్ మాసకర్" పుస్తకం ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన కరణ్ సింగ్ త్యాగి, నిర్మాత అండ్ రచయిత అమృత్‌పాల్ సింగ్ బింద్రాతో కలిసి సహ రచయితగా కూడా వర్క్ చేశారు. 'కేసరి 2'తో వీరిద్దరూ కలిసి ఒక ఇంట్రెస్టింగ్ కథనాన్ని సృష్టించారు. 2 గంటల 15 నిమిషాల రన్‌టైమ్‌లో హై పాయింట్‌లు చక్కగా వివరించారు. ఈ దారుణమైన కేసును ఎలా పరిష్కరించారన్న విషయాన్ని సున్నితంగా తెరపై చూపించిన విధానం ప్రశంసనీయం. సాధారణంగా మాస్ మసాలా సినిమాలలో ఉత్సాహాన్ని రేకెత్తించడానికి యాక్షన్, కామెడీ సీన్స్ ను యాడ్ చేస్తారు. కానీ ఇలాంటి దేశభక్తి సినిమాలలో డైలాగ్‌లు ఎఫెక్ట్ చూపిస్తాయి. సుమిత్ సక్సేనా అందించిన డైలాగులు ఆకట్టుకుంటాయి. దేశభక్తి సినిమా కదా ఏడుస్తూ కూర్చుంటామేమో అనుకుంటే పొరబడినట్టే. సినిమా మొత్తం ఉత్తేజపరిచేలా ఉంటుంది. అప్పుడెప్పుడో జరిగిన ఈ ఘటనకు ఈ సినిమాను చూస్తే ఇప్పటికీ బ్రిటిష్ వారిపై కోపంతో రక్తం మరిగిపోతుంది.

ఈ చిత్రంలో అక్షయ్ కుమార్ చెత్తూర్ శంకరన్ నాయర్ పాత్రను పోషించాడు. న్యాయవాది పాత్రలో ఆయన జీవించాడు. అతని ప్రత్యర్థి న్యాయవాది రెజినా కాసాండ్రా కూడా కోర్టు గది క్రాస్ ఎగ్జామినేషన్ సమయంలో తన పవర్ ఫుల్ నటనతో ఆకట్టుకుంటుంది. ఈ చిత్రంలో ఆర్ మాధవన్ కూడా అద్భుతంగా నటించారు. అనన్య పాండే మాత్రం ఎమోషనల్ సీన్స్ లో తడబడింది. సినిమా కథనం నిదానంగా సాగడం కొంతమందికి విసుగు తెప్పించవచ్చు. కథ బలహీనతలను క్లైమాక్స్ సన్నివేశాలు కొంతమేర సరిదిద్దినప్పటికీ, సినిమా అంతటా ఆ స్థాయి ఉత్కంఠ లేకపోవడం ఒక లోపం.

**ప్లస్ పాయింట్స్ :** సంగీతం, నిర్మాణ విలువలు, విజువల్స్, నటీనటుల యాక్టింగ్

**మైనస్ పాయింట్స్ :** నెమ్మదిగా సాగే కథనం, సహాయ నటుల పాత్రలకు ప్రాధాన్యత లేకపోవడం,

**చివరిగా:** ఎంటర్టైనెంట్ తో పాటు ఎమోషన్ ఉన్న మూవీ. జలియన్ వాలాబాగ్ మారణ హోమాన్ని కళ్ళకు కట్టినట్టు చూపించారు. ఫ్యామిలీతో కలిసి ఓసారి చూడదగ్గ దేశభక్తి మూవీ. అక్షయ్ కుమార్ సాలిడ్ కంబ్యాక్ ఇచ్చినట్టే.

---




తెలుగు చిత్ర పరిశ్రమలో పదహారనాల తెలుగు అమ్మాయిలు కనిపించడం చాలా తక్కువ.. కొంతమంది ఇండస్ట్రీలో ఉన్నా కూడా సరైన అవకాశాలు లేకపోవడంతో మూవీ ఆఫర్స్ కోసం తెగ కష్ట పడుతున్నారు. అలాంటిది తెలుగు అమ్మాయి అయిన సమయ రెడ్డి మొదటి ప్రయత్నంలోనే హీరోయిన్గా, రచయి-ఁతగా, నిర్మాతగా భిన్న పాత్రల్ని పోషించింది. డియర్ ఉమ అంటూ సుమయ రెడ్డి ఆడియెన్స్ ముందుకు ఏప్రిల్ 18న వచ్చింది. ఇవాళ థియేటర్లలోకి వచ్చేసిన ఈ మూవీ ఎలా ఉందో రివ్యూలో చూద్దాం పదండీ..

**కథ** : ప్రాణాలు కాపాడే డాక్టర్ అవ్వాలనేది ఉమా (సుమయ రెడ్డి) కల. అందుకోసం పల్లెటూరు నుంచి చదువుకోవడానికి నగరానికి వస్తుంది. అక్కడ ఆయుష్ మెడికల్ కాలేజీలో జాయిన్ అవుతోంది. అలాగే దేవ్ (పృథ్వీ అంబర్) అనే కుర్రాడు రాక్ స్టార్ అవ్వాలనే ప్రయత్నం చేస్తాడు. కానీ అతని ప్రయత్నాలు అన్ని ఫెయిల్ అవుతూ వస్తుంటాయి. దాంతో అతని కల నెరవేరదు..చిన్నా చితకా అవకాశంలో గడపగడపకూ తిరుగుతుంటాడు. అలాంటి దేవ్కి ఓ సారి ఉమ డైరీ దొరుకుతుంది. తనకు గాయమై హాస్పిటల్లో జాయిన్ అయినప్పుడు తన జీవితం మారిందని.. అప్పటి నుంచే ఉమ జీవితం ఆగిపోయిందని తెలుసుకుంటాడు. ఇంతకీ డైరీలో ఉన్న ఉమ ఎవరు? ఏం జరిగింది? ఉమ నేపథ్యం ఏంటి? ఉమ ఎక్కడి నుంచి వచ్చింది? ఏం చేస్తుండేది? అనే ప్రశ్నలతో సతమతం అవుతుంటాడు దేవ్. ఇక ఉమ కోసం దేవ్ చేసిన పోరాటం ఏంటి? ఉమతో దేవ్ ప్రేమ ప్రయాణం ఎక్కడి వరకు దారి తీస్తుంది? ఈ కథలో దేవ్ అన్న సూర్య (కమల్ కామరాజ్) పాత్ర ఏంటి? అన్నది సినిమా కథ..

**విశ్లేషణ :**యంగ్ డైరెక్టర్ రాజేష్ దర్శకత్వంలో వచ్చిన "డియర్ ఉమ" వైద్య రంగంలోని లోపాలను ఎత్తిచూపుతూ ఒక ముఖ్యమైన చిత్రాన్ని అందించింది. ప్రస్తుత కాలంలో జరుగుతున్న కొన్ని సంఘటనలను గుర్తుచేస్తూ, సామాన్య ప్రేక్షకులకు కూడా అర్థమయ్యేలా కథను నడిపించారు. ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అయ్యేలా తెరకెక్కించడంలో దర్శకుడు సక్సెస్ అయ్యాడని చెప్పొచ్చు. ముఖ్యంగా వైద్యరంగంలో జరగుతున్న అన్యాయాల నేపథ్యంలో కథను రాసుకుంది. ముఖ్యంగా కరోనా సమయంలో హాస్పిటల్స్ ఏ విధంగా కమర్షియల్ గా ప్రవర్తించాయి. ముఖ్యంగా ఠాగూర్, త్రినేత్రుడు, క్రిమినల్ వంటి సినిమాల లైన్ గుర్తుకు వస్తాయి. సమాజంలో జరిగినా.. గతంలో వచ్చిన సినిమాలను ప్రేరణగా తీసుకొని సుమయ రెడ్డి ఈ కథను రాసుకున్న విధానం బాగుంది.. స్టోరీ ప్రేక్షకులకు బాగానే ఆకట్టుకుంది. అంతేకాదు చివర్లో ఈ సినిమాలో మంచి సందేశం ఇచ్చారు. అది తెరపై చూడాల్సిందే. వైద్యులకు కనువిప్పు కలిగించారు..

**టెక్నీకల్ విషయానికొస్తే..** రాజ్ తోట కెమెరా వర్క్ సహజంగా ఉన్నప్పటికీ, కొన్ని ప్రత్యేకమైన షాట్స్ మిస్ అయినట్టు అనిపించవచ్చు. స్క్రీన్ ప్లే సినిమాకు ఒక బలంగా నిలిచింది, ముఖ్యంగా ఇంటర్వెల్ మరియు క్లైమాక్స్ ట్విస్టు ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తాయి. అయితే, క్లైమాక్స్లోని ఎమోషనల్ సన్నివేశాలు కొందరికి అతిగా అనిపించవచ్చు. పతాక సన్నివేశంలోని పాట సినిమా యొక్క సందేశాన్ని స్పష్టంగా చెప్పినప్పటికీ, కథలో మరింత సహజంగా కలిసిపోయి ఉంటే బాగుండేది. ఇక పోతే ప్రతి సినిమాకు సంగీతం బ్యాక్ బోన్.. ఈ మూవీకిరధన్ సంగీతం సినిమా మూడ్కు తగ్గట్టుగా ఉంది.. అయితే కొన్ని చోట్ల మరింత మెరుగ్గా ఉండాల్సింది. మొత్తానికి, "డియర్ ఉమర్" ఒక మంచి ప్రయత్నం, కానీ కొన్ని అంశాలలో మరింత శ్రద్ధ పెడితే ఇది ఒక గొప్ప చిత్రంగా నిలిచేది. తొలి చిత్రమే అయినా సుమ చిత్ర ఆర్ట్స్, నిర్మాత సుమయ రెడ్డి గొప్ప కథను అందించడంలో సక్సెస్ అయ్యారు.. సినిమాకు పాజిటివ్ టాక్ దక్కింది.

**నటీనటుల విషయానికొస్తే..** ఈ మూవీలో నటించిన ప్రతి ఒక్కరు కూడా వంద శాతం పాత్రలో నటించి జీవించారు అని చెప్పడంలో సందేహం లేదు.. ప్రధాన పాత్రలోనటించిన సుమయ రెడ్డి ఆల్ రౌండర్ అని చెప్పుకోవచ్చు. మంచి కథను ఇవ్వడమే కాకుండా.. ఈ కథను అనుకున్నట్టుగా తీయడంలో ఖర్చు పెట్టిన నిర్మాతగానూ సుమయ రెడ్డి సక్సెస్ అయింది. సుమయ రెడ్డిలోని రచయిత, నిర్మాతకు వంద మార్కులు వేసుకోవచ్చు.. తెరపై సుమయ రెడ్డి అందంగా కనిపించారు. హీరోగా పృథ్వీ అంబర్ యాక్షన్, ఎమోషన్ ఇలా అన్ని రకాల ఎమోషన్ను పలికించాడు. కమల్ కామరాజ్ పాత్ర సర్ ప్రైజింగ్గా ఉ ంటుంది. అజయ్ ఘోష్ పాత్ర రొటీన్ అనిపిస్తుంది. ఫైమా, లోబో, సప్తగిరి, భద్రం పోషించిన పాత్రలు అక్కడక్కడా నవ్విస్తాయి.

**ప్లస్ పాయింట్స్..** స్టోరీ లైన్ బాగుంది.. ఫస్ట్ హాఫ్ అదిరిపోయింది.. కొన్ని సీన్లు హైలెట్..

**మైనస్ పాయింట్స్..** మ్యూజిక్ డల్ అయ్యింది.. కొన్ని చోట్ల స్టోరీ ల్యాగ్ అనిపించింది.

**మొత్తంగా:** డియర్ ఉమ మెడికల్ మాఫియా బ్యాక్డ్రాప్లో రూపొందిన లవ్ డ్రామా మూవీ. పెద్దగా అంచనాలు పెట్టుకోకుండా చూస్తే మెప్పిస్తుంది..

---




'కోర్ట్' తో సూపర్ హిట్ అందుకున్న ప్రియదర్శి ఇప్పుడు 'సారంగపాణి జాతకం' తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఇంద్రగంటి మోహన్ కృష్ణ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాతో అతను హిట్ స్ట్రీక్ ను కంటిన్యూ చేశాడో లేదో ఈ రివ్యూ ద్వారా తెలుసుకుందాం రండి..

**కథ :** సారంగపాణి (ప్రియదర్శి) జాతకాలు ఎక్కువగా నమ్మే ఈతరం కుర్రాడు. ఏ పనిచేయలన్నా ముందు జాతకం చూశాక కానీ మొదలుపెట్టాడు. ఒక కార్ షోరూమ్ లో ఇతను సేల్స్ మెన్ గా పనిచేస్తూ ఉంటాడు. అయితే అదే షోరూంలో మేనేజర్ అయినటువంటి మైథిలి(రూప కొడువాయూర్) తో ప్రేమలో పడతాడు. చాలా కాలం ఇతని లవ్ ప్రపోజల్ ను ఆమె యాక్సెప్ట్ చేయదు. అయితే ఒకరోజు వెళ్లి అతనికి ప్రపోజ్ చేస్తుంది. వెంటనే ఎంగేజ్మెంట్ చేసుకుంటారు. ఈ క్రమంలో జిగ్నేశ్వర్(అవసరాల శ్రీనివాస్) సారంగపాణి లైఫ్లోకి ఎంట్రీ ఇస్తాడు. అతను ఎంట్రీ ఇచ్చినప్పటికీ నుండి.. సారంగపాణి లైఫ్లో ఊహించని సంఘటనలు చోటు చేసుకుంటాయి. ఆ సమస్యలు ఏంటి? వాటి వల్ల అతని లవ్ లైఫ్ ఎలా డిస్టర్బ్ అయ్యింది? ఈ క్రమంలో సారంగపాణి స్నేహితులు చందు(వెన్నెల కిషోర్),రాంకీ(వైవా హర్ష) ఎలా సాయపడ్డారు? చివరికి సారంగపాణి %-% మైథిలి పెళ్లి చేసుకున్నారా? అసలు జిగ్నేశ్వర్ సారంగపాణి లైఫ్లోకి ఎందుకు ఎంట్రీ ఇచ్చాడు? అనే ప్రశ్నలకి సమాధానమే మిగిలిన సినిమా?

**విశ్లేషణ :** ఇంద్రగంటి మోహన్ కృష్ణ రైటింగ్ ఎప్పుడూ కొత్తగా ఉంటుంది. ముఖ్యంగా కామెడీ విషయంలో అతని మార్క్ వేరు. 'వి' 'ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి' అనే సినిమాల్లో అది మిస్ అయ్యింది. తన మార్క్ కాని జోనర్ ను టచ్ చేయడం వల్ల ఫ్లాపులు ఎదుర్కొన్నాడు. ఆ తప్పు వెంటనే గ్రహించి 'సారంగపాణి జాతకం' తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. అక్కడి వరకు ఓకే. అయితే ఇది ఎప్పుడో డిసెంబర్లో రావాల్సిన సినిమా. దాదాపు 5 నెలలు వాయిదా పడి ఇప్పుడు వచ్చింది. అనుకున్న టైంకి కనుక వచ్చి ఉంటే ఇంకాస్త బాగుండేదేమో. ఇప్పుడైతే జనాలు థియేటర్ కి ఎక్కువగా రావడం లేదు.

సరే ఆ విషయాలు పక్కన పెట్టేస్తే%ొ% 'సారంగపాణి జాతకం' ఫస్ట్ హాఫ్ సరదా సరదాగా గడిచిపోతుంది. అయితే ఇంటర్వెల్ కి వచ్చేసరికి కొంచెం ఊహించని టర్న్ తీసుకుంటుంది. కొన్ని సంభాషణలు శృతి మించిన ఫీలింగ్ కలుగుతుంది. ఇక ఏదైతే కాన్ఫ్లిక్ట్ పాయింట్ ఉందో. అది కొత్తదేమీ కాదు. ఓ పదేళ్ల క్రితం పలు సినిమాల్లో వచ్చిన లైన్ ఇది.అలా అని అప్పటి సినిమా కూడా ఒరిజినల్ స్టోరీతో వచ్చింది కాదు. ఓ నవల ఆధారంగా రూపొందింది. బహుశా ఇంద్రగంటి ఈ మధ్య ఆ నవల చదివి ఉండొచ్చు. అయితే దీనికి అతని శైలి కామెడీని జోడించడం అనేది అందరితో టైం పాస్ చేయించే విషయం. సెకండాఫ్ లో ఫ్యామిలీ ఎపిసోడ్స్ మధ్య వచ్చే వెన్నెల కిషోర్, హర్ష, ప్రియదర్శి..ల ట్రాక్ హిలేరియస్ గా అనిపిస్తుంది. క్లైమాక్స్ ను కూడా బాగా డిజైన్ చేశారు. నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ ఈ చిత్రానికి ఎంత అవసరమో అంత వరకు ఖర్చు చేశారు. అంతకు మించి తక్కువ చేసింది లేదు. మ్యూజిక్ కూడా ఆహ్లాదకరంగా ఉంటుంది. కానీ అవి టార్గెటెడ్ ఆడియన్స్ కి మాత్రమే. ఇక సినిమాటోగ్రఫీ వంటికివి కూడా బాగానే వర్కౌట్ అనిపిస్తాయి.

**నటీనటుల విషయానికి వస్తే..** 'కోర్ట్' వంటి సీరియస్ మూవీ తర్వాత ప్రియదర్శి ఈ సినిమా చేశాడు అనడానికి లేదు. ఎందుకంటే ఇది ఎప్పుడో దానికంటే ముందే కంప్లీట్ అయిన సినిమా. అంతకు ముందు ప్రియదర్శి ఎక్కువగా చేసింది ఇలాంటి పాత్రలే. కాబట్టి ఇది అతనికి టఫ్ గా అనిపించే పాత్ర కాదు. మరోపక్క రూప నిజంగానే టాలీవుడ్ సాయి పల్లవి అనిపిస్తుంది. ప్రమోషన్స్ లో ఆమె గురించి ఎక్కువగా టీం ఇలా చెబుతుంటే అతిశయోక్తేమో అనిపిస్తుంది కానీ.. ఆమె లుక్స్, డాన్స్ వంటివి చూస్తే నిజమే అనిపించక మానదు. వెన్నెల కిషోర్, హర్ష, సీనియర్ నరేష్..ల కామెడీ వర్కౌట్ అయ్యింది. శివన్నారాయణ, తనికెళ్ళ భరణి కూడా తమ మార్క్ పెర్ఫార్మన్స్ తో అలరించారు.

ప్లస్ పాయింట్స్ : కామెడీ, డైరెక్షన్, క్లైమాక్స్, నటీనటుల పనితీరు


మైనస్ పాయింట్స్ : రెగ్యులర్ స్టోరీ, కొన్ని సంభాషణలు

మొత్తంగా%ొ% 'సారంగపాణి జాతకం' రెగ్యులర్ కథతో, ప్రెడిక్టబుల్ నేరేషన్ తో సాగినప్పటికీ.. నవ్వించడంలో సక్సెస్ అయ్యింది. కామెడీ కోసం ఒకసారి థియేటర్లలో చూడదగ్గ సినిమా అని చెప్పొచ్చు.

సూర్య
www.suryaa.com
27.4.2025

# ద్వాదశరాశి ఫలములు (వార ఫలాలు)

## 27. 4.2025 నుంచి 3. 5.2025 వరకు



**గమనిక: గోచారఫలాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు**



### మేషరాశి

అశ్విని 1,2,3,4 పాదములు - భరణి 1,2,3,4 పాదములు
కృతిక 1వ పాదము

వారం ప్రారంభంలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది, నాయకత్వ లక్షణాలు. ఆరోగ్య విషయం అనుకూలత. కుటుంబ సభ్యుల ఆరోగ్య, అభివృద్ధి విషయంలోనూ, గృహంలో స్థిరాస్తుల కొరకు లోన్ తీసుకునే విషయంలోనూ దృష్టి సారిస్తారు. కుటుంబ, ఆహార, ఆర్థిక విషయాలలో, కొత్త వ్యక్తులతో వాగ్వాదాలకు, వివాదాలకు దూరంగా ఉండాలి. ఆత్మీయుల ఆరోగ్య, అభివృద్ధి కొరకు ఉద్వేగంతో కూడిన ఆలోచనలు. దగ్గర ప్రయాణాలకి, మిత్రులతో సంప్రదింపులకు అవకాశం. వృత్తిలో కమ్యూనికేషన్ సమస్యను అధిగమించాలి.జీవిత భాగస్వామితో నిదానంగా వ్యవహరిస్తూ భవిష్య ప్రణాళికలను చర్చిస్తూ నిర్ణయం తీసుకోవడానికి అవకాశం ఉంది. ఉద్వేగంగా తీసుకునే నిర్ణయాల వల్ల అది ఆత్మీయ వ్యక్తులకు స్వార్థం గా అనిపించుటచే కొంత ఇబ్బందులకు అవకాశం ఉన్న రీత్యా మాట్లాడేటప్పుడు ఆచితూచి వ్యవహరిస్తూ ముందుకు వెళ్లాలి



### వృషభరాశి

కృతిక 2,3,4 పాదములు - రోహిణి 1,2,3,4 పాదములు
మృగశిర 1,2 పాదములు

వారం ప్రారంభంలో వ్యాపార విస్తరణ, ప్రయాణాలు, భాగస్వామ్య వ్యవహారాల విషయంలో జీవిత భాగస్వామి ఆరోగ్య సంతానము కొరకు ఖర్చులు, షాపింగులు అధికంగా ఉంటాయి. శ్రమ విశ్రాంతిలోపం కొంత శారీరక నిస్సత్తువ కలిగిస్తుంది. వారం మధ్యలోఉత్సాహంగా నిర్ణయాలు తీసుకుంటారు, ముఖ్యంగా స్థిరాస్తులు అభివృద్ధి కొరకు ,విద్యార్థుల విద్యాసంబంధ అంశాలు, ఆకస్మిక లాభాలు ఇంతవరకు ఆగిన ఆర్థిక విషయాలు కొంత ముందుకు సాగుతాయి. వారం చివరిలో వ్యక్తిగత సామర్థ్యం పెరుగుతుంది, ఇతరుల సహకారం లేకుండానే సొంత నిర్ణయాలు తీసుకుంటారు .తోబుట్టువులతో మంతనాలు. కుటుంబంలోని సభ్యులతో మాట్లాడేటప్పుడు అభిప్రాయ బేధాలు రాకుండా జాగ్రత్త తీసుకోవాలి. మధ్యవర్తిత్వం వహించే వ్యక్తులస్వార్థపూరిత ఆలోచనల వల్ల సంఘంలో స్నేహ సంబంధాలు, మైత్రి బంధాలు ఇబ్బందులు కలుగచేస్తాయి.



### మిధునరాశి

మృగశిర 3,4 పాదములు - ఆరుద్ర 1,2,3,4 పాదములు
పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో విజయము సాధించడానికి చేసే కార్యక్రమాలలో శ్రద్ధ. ఆర్థిక విషయాలు అనుకూలంగా ఉంటాయి నిరుద్యోగులకు నూతన అవకాశాలు, నూతన గృహ వాహన విషయాల కొరకు చేసే ప్రయత్నాలు చాలా అనుకూలంగా ఉంటాయి. రుణము లభిస్తుంది, రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వారం మధ్యలో దీర్ఘకాలిక అనారోగ్యాల విషయంలో నిర్లక్ష్యం తగదు. అనవసర వృధా ఖర్చుల విషయంలో చూసి వ్యవహరించాలి, న్యాయ సంబంధమైన అంశాల మీద చర్చలు ముందుకు సాగుతాయి. దూర పు ప్రదేశాలలో నూతన అవకాశాలు కలిగిం చినప్పటికీ నిర్ణయ సామర్థ్యం లోపంతో పూర్తిగా సద్వినియోగం చేసుకోలేరు. చివరిలో కమ్యూనికేషన్ విషయంలోనూ, కొలీగ్స్ తో, పెద్దలతో వ్యవహరించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా కుటుంబ సభ్యులతో, అందిన ఆర్థిక అంశాలలో, నిదానం అవసరం.



### కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము - పుష్యమి 1,2,3,4 పాదములు
ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో వృత్తి విషయంలో ఆలోచనలు. వృత్తిపరంగా ఊహించని వ్యక్తుల సహకారం కొరకు ఆకస్మిక అవకాశాలు. నిర్ణయ సామర్థ్యంలో, కమ్యూనికేషన్ విషయంలో, ఎదుగుదల సుదీర్ఘ ఆలోచనలు కలిగిస్తాయి. సంతానం యొక్క ఆరోగ్యం, మీ సృజనాత్మకత అనుకూలంగా ఉంటాయి. వారం మధ్యలోఆగుతూ వస్తున్న అభివృద్ధిలో ఆత్మీయులు అనుకున్న వ్యక్తుల స్వార్థ ఆలోచనలు ఇబ్బందిని, ఘర్షణని కలిగిస్తాయి. ఆర్థిక, లాభపరమైన అంశాలలో ఎదురుచూస్తున్న వర్తమానాలు, స్థిరాస్తులు భూములు కొనుగోలు విషయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, కొత్త వ్యక్తులను, వారి ఆలోచనలను నమ్మే విషయంలో ఆచితూచి వ్యవహరిస్తూ అనవసర వ్యయములు, ప్రలోభాలకు లొంగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యమైన పనులు వాయిదా, ఆరోగ్య శ్రద్ధ, ఔషధ సేవ అవకాశాలు,



### సింహరాశి

మఖ 1,2,3,4 పాదములు - పుబ్బ 1,2,3,4 పాదములు
ఉత్తర 1వ పాదము


వారం ప్రారంభంలో దూరప్రయాణములకి అవకాశము. మీ ఆర్థిక అంశాలలో పెద్దల ,ఉన్నత స్థాయి వ్యక్తుల యొక్క సలహా, సహకారం. ముఖ్యంగా తల్లి తండ్రుల సౌకర్యం, అవసరాల కోసం దృష్టి సారిస్తారు. ఉన్నత విద్య కొరకు ఎదురు చూసే విద్యార్థులకి విద్యావిషయాల్లో, పోటిల్లో కొంత సామాన్యఫలాలు. ప్రస్తుతం ఉన్న వృత్తిలో బాధ్యతలు, నూతన శ్రమ. కొత్త పనులు, వ్యక్తుల పరిచయాలు. మోసానికి అవకాశములు. జీవిత భాగస్వామికి వృత్తిలో అవకాశములు దూ రప్రదేశముల్లో,మిత్రులు కొల్లీగ్స్ తో అభిప్రాయబేధములు రాకుండా వ్యవహారించాలి. వారము మధ్యలో లాభములు అందినప్పటికి వాటిని ఆశతో వృద్ధి చేసే నేపధ్యములో స్వార్థపూరీత వ్యక్తులవలన కొంత మోసపోయే అవకాశములు. వారాంతంలో కుటుంబ స్త్రీల ఆరోగ్యముకై శ్రద్ధ తో వైద్యుల ను కలిసే అవకాశములు. పాత ఋణములు, వైరాగ్య ఆలోచనలు చికాకులు



### కన్యారాశి

ఉత్తర 2,3,4 పాదములు - హస్త 1,2,3,4 పాదములు
చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంలో ప్రయాణాలు చేసేటప్పుడు స్వార్థపూరితమైన వ్యక్తుల పరిచయాల వల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్న దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. శక్తి మించిన ఖర్చులు, ఉన్నత విద్యకు సంబంధించిన విషయాలలో దూర ప్రదేశాలలో అవకాశాలు విదేశాలలో ఉండే ఆత్మీయుల సహకారంతో అభివృద్ధి. సంతానమునకు విద్య సంబంధమైన విషయాల్లో అభివృద్ధి ఆశించిన ఫలితాలు పొందుతారు. ఆత్మ శక్తి పెరుగుతుంది. వారం మధ్యలో దూర ప్రయాణాలు, కమ్యూనికేషన్ విషయంలోనూ నిర్ణయాలు తీసుకునే సందర్భంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మిత్రులతో, తోబుట్టువులతో వివాదాలకి దూరంగా ఉండాలి. మాట్లాడేటప్పుడు గౌరవం ఇచ్చి గౌరవం తీసుకోవాలి. మీ మీద మీరు శ్రద్ధ తీసుకుంటారు శత్రువుల మీద విజయాన్ని సాధిస్తారు పాత రుణాలు చెల్లిస్తారు. నిరుద్యోగులకు, వృత్తి లో అభివృద్ధి



### తులారాశి

చిత్త 3,4 పాదములు - స్వాతి 1,2,3,4 పాదములు
విశాఖ 1,2,3 పాదములు


వారం ప్రారంభంలో ఆర్థిక సంబంధమైన అంశాలలో ఆలోచనలు అనుకూలం. దూర ప్రదేశాలలో వ్యాపార విస్తరణ అంశాలలో ఆలోచనలు. జీవిత భాగస్వామి ి అభివృద్ధి, వ్యక్తిగత వృత్తి మొదలైన వాటి కొరకు అనుకోని ఖర్చులు, ఆలోచనలు, నూతన పరిచయాలు, మైత్రి బంధాలు బలపడతాయి. వారం మధ్యలో ఆరోగ్య, ప్రయాణ, సంబంధ విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలి. ముఖ్యమైన పనులు వాయిదా పడే అవకాశం ఉంది. రోగ నిరోధక శక్తి విషయంలో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. కుటుంబ సంబంధ వ్యవహారాల్లోనూ, మాటలలో ఉద్వేగం కోపాన్ని నియంత్రించుకోవాలి. స్వార్థపూరితమైన ఆలోచనల వల్ల ఆత్మీయులు దూరంపెట్టే అవకాశం ఉంది. తండ్రి ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకుంటారు. ఉన్నత విద్య విషయంలో, పోటీ పరీక్షలలో మిశ్రమ ఫలితాలు. వారాంతంలో వృత్తిలో అధిక బాధ్యతలు.



### వృశ్చిక రాశి

విశాఖ 4వ పాదము - అనురాధ 1,2,3,4 పాదములు
జ్యేష్ఠ 1,2,3,4 పాదములు


వారం ప్రారంభంలో నూతన అవకాశాలు. బంధువులతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించాలి. ఆరోగ్యం, ఆహారం విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. శ్రమ వ్యక్తిగత అభివృద్ధి కొరకు ప్రయత్నాలు అధికంచే స్తారు. ఆధ్యాత్మిక ప్రయాణాలు, గురువుల యొక్క సహకారం, ఆశీస్సులు ,మధ్యలో నూతన స్నేహ సంబంధాలు, మైత్రి బంధాలు బలపడతాయి. గుర్తింపు , నూతన వాహనాల కొరకు ప్రయత్నాలు చేస్తారు. ఆర్థిక సంబంధమైన లాభం కన్నా, గౌరవం పెరుగుతుంది. వృత్తి విషయాలలో, సంతానం అభివృద్ధి ఆరోగ్య విషయాలలో ఘర్షణ. ఆలోచనలలో అధిక ఉద్వేగాలను నియంత్రించుకోవాలి. భాగస్వామి ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకుంటారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ముఖ్యమైన పనులు,ఆరోగ్యం శ్రద్ధ అవసరం. అనవసరమైన ఖర్చు నియంత్రణ అవసరం. నిర్ణయ సామర్థ్యం లో ఇతరుల సహకార



### ధనస్సు రాశి

మూలా 1,2,3,4 పాదములు -
పూర్వాషాడ 1,2,3,4 పాదములు - ఉత్తరాషాడ 1వ పాదము


వారం ప్రారంభంలోసంతానం అవసరాల నిమిత్తం ఖర్చు. వారి ఆరోగ్య, అభివృద్ధి అంశాలలో ప్రత్యేక శ్రద్ధ. వృత్తి చేసే ప్రదేశంలో అధిక బాధ్యతలు శ్రమ గౌరవం ఉన్నప్పటికీ అనవసర వ్యక్తుల ప్రవర్తన, జోక్యం చికాకు కలిగి స్తుంది. స్థిరాస్తుల పై పెట్టుబడుల కొరకు ఆలోచనలు అధికం. రుణములు తీసుకునే ప్రయత్నాలు, ఇంతకుముందు మీ దగ్గర రుణములు తీసుకున్న వారు సమయానికి ఇవ్వడంలో జాప్యం. తల్లిదండ్రుల ఆరోగ్య విషయంలోనూ, దూరవిద్యా, న్యాయ సంబంధ విషయంలోనూ ఖర్చులు అధికంగా ఉంటాయి. అనవసర ఖర్చులు, ఇబ్బంది కలిగించే అలవాట్లకు, వ్యసన పరులైన స్నేహాలకు దూరంగా ఉండటం మంచిది. వారం చివరిలో ఆరోగ్యముకి శ్రద్ధ తీసుకోవాలి, సమయానికి ఆహారము విశ్రాంతి అవసరం. ముఖ్యమైన పనులు, ప్రయాణములు వాయిదా పడే అవకాశం. నూతన పెట్టుబడులు,



### మకరరాశి

ఉత్తరాషాడ 2,3,4 పాదములు - శ్రవణం 1,2,3,4 పాదములు
ధనిష్ఠ 1,2 పాదములు


వారం ప్రారంభంలో స్తిరాస్తుల, వ్యవసాయ సంబంధ పెట్టుబడుల కొరకు, స్వగ్రామ సందర్శన కొరకు తల్లితో సంప్రదిస్తారు. ఆలోచనలు ప్రతిపాదించుటలో ఆలస్యం కాకుండా జాగ్రత్తగా ముందుకు సాగాలి. విద్య సంబంధమైన విషయాల కొరకు, నూతన విషయాలు గ్రహించుటలో శ్రమ చేస్తారు. విద్యార్థులు జ్ఞాపకశక్తి విషయంలో శ్రీ హయగ్రీవాయ నమః మంత్రం జపించుట మేలు. సంతానం అభివృద్ధి విషయంలోని ఇంతకు ముందు పెట్టుబడులు ఇన్వెస్ట్మెంట్ విషయంలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఆత్మీయ వ్యక్తులతో విందు వినోదాలు, ఖర్చులు అధికంగా ఉంటాయి. వారికి బహుమానాల కొరకు, ప్రయాణాలు కొరకు అనుకోని ఖర్చులు చేస్తారు. రోగ నిరో ధక శక్తిని పెంచుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధతో ఖర్చు చేస్తారు. పాత రుణములు కొంతవరకు వసూలు. వైవాహిక జీవితం అపార్థాలకు లోను కాకుండా జాగ్రత్తలు అవసర



### కుంభ రాశి

ధనిష్ఠ 3,4 పాదములు - శతభిషం 1,2,3,4 పాదములు
పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో వ్యక్తుల సహకారంతో నూతన ఆలోచనలని అమలు పరచడానికి ప్రయత్నాలు చేస్తారు. వృత్తిపరమైన విషయంలో సామర్థ్యాలు పెరుగుతాయి, నిరుద్యోగులకు ఉద్యోగం కొరకు ప్రయత్నం చేసే వారికి అవకాశాలు. దూర ప్రదేశాలలో ఇంటర్వ్యూలు. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. విద్యార్థులకు విద్యాపరమైన విషయాలలో పోటీలలో అనుకున్న ఫలితాలు. స్థిరాస్తుల అభివృద్ధి కొరకు ప్రయత్నాలు సామాన్య ఫలాలు. ఎక్కువ అనవసర ఆలోచనలతో హృదయాందోళన. సంతానము తో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించాలి. మీ ఆలోచనలకి వారి ఆలోచనలకి సమన్వయం లేకపోవడం వల్ల చికాకులు. ముఖ్యంగా మగ పిల్లల అభివృద్ధి విషయంలోనూ, స్నేహముల విషయంలోనూ శ్రద్ధ తీసుకుంటూ వ్యసనములకు లోను కాకుండా జాగ్రత్త వహించాలి. పాత రుణములు చెల్లిస్తారు.



### మీన రాశి

పూర్వాభాద్ర 4వ పాదము -
ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు - రేవతి 1,2,3,4 పాదములు


వారం ప్రారంభంలో కుటుంబంతో కలిసి చర్చలు, ఆర్థిక సంబంధాలలో ఆలోచనలు.ఎక్కువ శాతం సోషల్ మీడియా, స్క్రీన్ టైమ్‌తో సమయాన్ని వృధా చేసుకోకుండా కంటి ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన, దైవ దర్శనం దూర ప్రయాణాలు. వ్యాపార విస్తరణ కొరకు ఆలోచనలు. వారం మధ్యలోస్థిరాస్తులు విషయంలో తోబుట్టువులతో వాదనలకు దూరంగా ఉండాలి. సామర్థ్యం పరాక్రమం పెరుగుతాయి, మిత్ర బృందం సహకరిస్తారు, రహస్య శత్రువులు ఇబ్బంది పెట్టడానికి చేసే ప్రయత్నాల్లో వారి మీద, విజయాన్ని సాధిస్తారు. తండ్రి పెద్దలతో వాదోపవాదాలకు లోను కాకుండా తగిన విధంగా భూవిషయాలలో సలహా సంప్రదింపులతో ముందుకు వెళ్లాలి. రోగ నిరోధక శక్తి విషయంలో, బంధుమిత్రులతో జాగ్రత్తలు తీసుకోవాలి. వృత్తి విషయంలో శ్రద్ధ వహించాలి.

నిర్వాహణ : స్వర్ణ కంకణ సన్మానిత, జ్యోతిష చూడామణి, జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద

**డా. ఈడ్పుగంటి పద్మజారాణి**

ఎమ్మెస్సీ (గణితం), ఎం.ఏ( జ్యోతిషం గోల్డ్‌మెడల్), ఎం.ఏ (ఫలిత జ్యోతిషం), పిజిడిప్లమో (జ్యోతిర్వైద్యం-గోల్డ్‌మెడల్), పిజిడిప్లమో (ఇంజనీరింగ్ వాస్తు), పిహెచ్.డి (జ్యోతిషం-గోల్డ్‌మెడల్)

9849250852 - 7506976164 - padma.suryapaper@gmail.com, www.padmamkuhi.com (అపాయింట్ మెంట్ ద్వారానే సంప్రదించవలెను)



సూర్య
www.suryaa.com
27.4.2025



# కాజల్ అగర్వాల్

